


# విజయభాను




విశాఖపట్నం, సోమవారం 23-07-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 11 సంచిక : 297 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## వెంకయ్య నాయుడు వారించినా

# ఆగని నిరసన



- కొనసాగిన టీడీపీఎంపీల నిరసన
- వెల్‌లోకి దూసుకొచ్చిన ఎంపీలు
- చర్చకు ఒక రోజు గడువీయండి
- మీ గోల ఎవరూ వినడం లేదు..
- టీవీ ప్రసారాలు ఆపివేయండని ఆదేశం
- రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు ఆగ్రహం



ఢిల్లీ: విభజన హామీల కోసం ఏపీ ఎంపీలు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. పార్లమెంట్‌లో తమ ఆవేదనను వినిపించిన టీడీపీ ఎంపీలు అదే ఒరవడి కొనసాగిస్తున్నారు. ప్రారంభమైన రాజ్యసభలో టీడీపీ, వైసీపీ ఎంపీలు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు వారించినా టీడీపీ, వైసీపీ ఎంపీలు వెనక్కి తగ్గలేదు. టీడీపీ ఎంపీలు వెల్‌లోకి దూసుకొచ్చారు. ఏపీ సమస్యలపై స్వల్పకాలిక చర్చకు వారు పట్టుబట్టారు. తమ స్థానాల్లో నుంచే వైసీపీ ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన విరమించి సభ సజావుగా సాగేలా సహకరించాలని వెంకయ్య కోరారు. మీ గోల ఎవరూ వినడం లేదు. చూడడం లేదు. ఇంకా ఎందుకు అరుస్తారంటూ టీడీపీ, వైసీపీ ఎంపీలపై

తరువాయి 2లో..

## రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయండి

- అందరూ స్వచ్ఛందంగా పాల్గొనండి
- బంద్ సెగ ఢిల్లీకి తెలియాలి
- వైకాపా సీనియర్ నాయకులు బొత్స పిలుపు



విశాఖపట్నం: రాష్ట్రానికి జరిగిన నష్టంపై, విభజన చట్టంలో హామీలను నెరవేర్చనందుకు, ఏపీకి ప్రత్యేక హోదా కేటాయించనందుకు నిరసనగా తమ పార్టీ అధినేత జగన్ పిలుపుమేరకు ఈ నెల 24న చేపట్టనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని వైసీపీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. మద్దిలపాంలో గల పార్టీ కార్యాయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల అభిమతాన్ని తెలియజేసే ఉద్ధేశ్యంతో చేపట్టనున్న ఈ బంద్‌లో ప్రత్యేక హోదా కావాలనుకుంటున్న రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, కార్మిక, విద్యార్థి సంఘాలు ప్రజలంతా స్వచ్ఛంధంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రానికి ఇచ్చిన వాగ్ధానాలను ప్రధాని మోడీ విస్మరించారని విమర్శించారు. బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, 2014 ఎన్నికల సమయంలో తిరుపతి, విశాఖ, నెల్లూరు సభల్లో ఏపీకి ప్రత్యేక హోదా కేటాయిస్తామని మోడీ ప్రకటించారని గుర్తుచేశారు. అయితే ఇప్పుడు వాటిని విస్మరించారన్నారు. విభజన చట్టంలో హామీల అమలు చేయకుండా కాలయాపన చేస్తూ కేంద్రం ఏపీ పట్ల నిర్లక్ష్య ధోరణి వహిస్తోందన్నారు.

తరువాయి 2లో..

## వైకాపా బంద్‌కు మద్దతివ్వడం లేదు

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి



అనంతపురం: వైకాపా తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు తాము మద్దతు ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి తెలిపారు.

తరువాయి 2లో..

## పార్లమెంటు ప్రాంగణంలో తెదేపా ఎంపీల ఆందోళన

- ఇన్నాళ్లైనా స్పష్టత ఇవ్వలేదు
- ప్ల కార్డుల చేతబట్టి ఆందోళన
- అన్నమయ్య వేషధారణలో శివ ఆందోళన

దిల్లీ: ప్రత్యేక హోదా దిల్లీలో తెదేపా ఎంపీల ఆందోళన కొనసాగుతోంది. సోమవారం పార్లమెంటు ఒకటో నంబర్ ప్రవేశ ద్వారం, గాంధీ విగ్రహం వద్ద తెదేపా పార్లమెంటు సభ్యులు ఆందోళన చేపట్టారు.

ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు.

అవిశ్వాసంపై చర్చ సందర్భంగా ప్రధాని, కేంద్రం ప్రభుత్వం ఏ ఒక్క అంశంపైనా స్పష్టత ఇవ్వలేదని ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమాలు ఇక ముందూ కొనసాగిస్తామని తెలిపారు.

ఎన్డీయేకు మెజారిటీ ఉన్నా ఏపీకి ఇచ్చిన విభజన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. చిత్తూరు ఎంపీ శివప్రసాద్ అన్నమయ్య వేషధారణలో ఆందోళనలో పాల్గొన్నారు.

## భూమినే జలాశయంగా మార్చుకోవాలి

- పది రోజుల్లో శ్రీశైలం డ్యామ్ ఫుల్
- నీటిని సద్వినియోగం చేసుకోవాలి
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: మంగళవారం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వచ్చే ప్రతినీటి చుక్కను సద్వినియోగం చేసుకుంటూ భూమినే జలాశయంగా మార్చుకోవాలన్నారు. గోదావరి జలాలతో కృష్ణా ఆయకట్టుకు నీళ్లిచ్చామని, సకాలంలో నాట్లు పడేలా చేశామన్నారు. శ్రీశైలం నుంచి రాయలసీమకు నీళ్లిస్తామన్నారు. గోదావరిలో ఇప్పటికే 419 టీఎంసీలు సముద్రంలో కలిసిందని, వంశధార, నాగావళికి వరద ప్రవాహం పెరిగిందన్నారు. మరో పదిరోజుల్లో శ్రీశైలం రిజర్వాయర్ నిండుతుందన్నారు.

ఉండవల్లిలోని తన నివాసం నుంచి నీరు-ప్రగతి, వ్యవసాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అక్కడ పార్లమెంటులో తెదేపా ఎంపీలు పోరాటం చేస్తుంటే... ఇక్కడ అభివృద్ధి కోసం అధికార యంత్రాంగం కృషి చేస్తోందన్నారు.

తరువాయి 2లో..




## నేటి యువ తరానికి ఆజాద్ స్ఫూర్తి అవసరం

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్



అమరావతి: దేశానికి స్వాతంత్రం తీసుకురావటంలో చంద్రశేఖర్ అజాద్ చాటిన స్ఫూర్తి... నేటి తరానికి అవసరమని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. విజయవాడలోని తన కార్యాలయంలో నిర్వహించిన చంద్రశేఖర్ అజాద్ 112వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్రం కోసం అంగ్లేయులతో పోరాడి... 25 ఏళ్ల వయస్సులోనే బలిదానం చేసుకున్న యోధుడు చంద్రశేఖర్ అజాద్ అని కీర్తించారు. తన వీరత్వంతో కోట్లాది భారతీయుల హృదయాల్లో స్థానం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి తోట చంద్రశేఖర్‌తో పాటు, జనసేన ఆజాద్ యువసేన విభాగం నేతలు పాల్గొన్నారు.



# శ్రీక్షేత్రమ్‌లో శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు

విజయనగరం : ఆషాఢ శుద్ధ ఏకాదశి(శయన ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై ఉన్న అష్టలక్ష్మీసమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీనివాసునికి దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు శయన ఏకాదశి విశిష్టతను గురించి చెబుతూ ఆషాఢశుద్ధ ఏకాదశి నుండి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు నాలుగు నెలల పాటు విష్ణువు తన యొక్క జగత్ పోషక బాధ్యతలను పార్వతీదేవికి అప్పగించి యోగనిద్రలో ఉంటారని, దీనినే ప్రథమ ఏకాదశి అని, మహా ఏకాదశి అని, పద్మపురాణంలోను, భవిష్య ఉత్తర పురాణంలోను చెప్పబడిన విషయాలను భక్తులకు వివరించారు.

ఈ ప్రత్యేక పూజలలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, చామర్తి రమేష్ ఆచార్యులు, ప్రకాష్, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# దండుమారమ్మ తల్లికి వెండి కిరీటం బహూకరణ

విజయనగరం : స్థానిక పోలీస్‌బ్యారెక్స్ కంటోన్మెంట్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉన్న శ్రీశ్రీశ్రీదేవి దండుమారమ్మ ఆలయంలో దండుమారమ్మ తల్లి అమ్మవారికి సోమవారం స్థానిక కాళీఘట్ కాలనీకి చెందిన ముల్లేటి మహాలక్ష్మినాయుడు, ముల్లేటి శ్రీనివాసరావు(టాటాశ్రీను) కుటుంబ సభ్యులు సుమారు 60వేల రూపాయల విలువగల ఒక కిలో వెండి కిరిటాన్ని బహూకరించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఆ కిరీటాన్ని అలంకరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇన్‌చార్జి ఆర్.ఐ శంకరరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిందాల్ బాధితులకు న్యాయం చేయండి

## లోక్‌సత్తా డిమాండ్



విజయనగరం: జిల్లాలో ఎస్.కోట మండలంలో జిందాల్ అల్యూమినియం రిఫైరీ నిర్మిస్తామని చెప్పి 2007-08లో 1126 ఎకరాల భూమిని గిరిజనుల నుండి సేకరించి కర్మాగారం నిర్మించకుండా , కనీసం గిరిజన రైతులను ఆదుకోకుండా అన్యాయం చేసారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఆరోపించారు. సోమవారం కలక్టర్ కార్యాలయం ఎదుట గిరజనులతో ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, దేశం పార్టీ నేతలు నేటికి కూడా కనీసం ఈ విషయమై మాట్లాడటం లేదని రైతుల పిల్లకు ఇచ్చే మినిమం వేజ్ కూడా తగ్గించారని, షేరుధనం కట్టడం లేదని, చెల్లింపుల్లో అనేక లవకతవకలు జరిగాయని ఆయన విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు నాయకులు సత్యనారాయణ, నాగరాజు, రేకా కాంతమ్మ, బోడి రామలక్ష్మి, లవిరి రమణ తదితర గిరిజనులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పాటూరు, జాకేరు ముందంజ

## శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కితాబు



ఎస్.కోట: వేపేడ మండలంలోని పాటూరు, జాకేరు సర్పంచ్‌లు ముమ్మన ఉమాశంకరి, బుద్ద చిన్నమ్మలుమెరుగైన పనితీరుతో ఆయా గ్రామ పంచాయతీలు అభివృద్ధిలో ముందంజలోఉన్నాయని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కితాబునిచ్చారు. మండలంలోని పాటూరులో రూ.15 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనం, రూ.7.50 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనం, జాకేరులో రూ.6.50 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాలను సోమవారం ఆమె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కోళ్ల మాట్లాడుతూ సామాజిక అభివృద్ధితో పాటు వ్యక్తిగత సంక్షేమం పై కూడా దృష్టిసారించడం జరిగిం దన్నారు. ఇటు కన్నవారికి, అటు భర్తకు దూరమైన ఒంటరిగా జీవిస్తున్న మహిళల కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఒంటరి మహిళా పించన్లు ఆగస్టు నుంచి అందజేయడం జరుగుతుందన్నారు. ఇతర అన్ని రకాల పించన్లు వచ్చే జన్మభూమిలో అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందని అప్పటి వరకు లబ్ధిదారులు ఓపికపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జాకేరు సర్పంచ్ బుద్ద చిన్నమ్మలు కోరిక మేరకు ఎస్.కోట డిపో నుంచి వయా జాకేరు మీదుగా ఆనందపురం వరకు బడి బస్సును వేయించి విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో పంచాయతీరాజ్ డిఇఇ డి.ఎస్.ఎన్.ప్రసాద్, ఎఇఇ సి.హెచ్.వి.అప్పారావు, ఐసిడిఎస్ సిడిపిఓ ఉషారాణి, ఎంపిడిఓ కె.వి.ఆర్.పట్నాయిక్, వినీశ సుందరి, పార్టీ నాయకులు గోగాడ జగన్నాధంనాయుడు, పోతల వెంకటరమణ, గుమ్మడి భారతి, జె.రామునాయుడు, కొట్యాడ రమణమూర్తి, బుద్ద అప్పలనాయుడు, గొలగాని కృష్ణ, గోకేడ నాగభూషటక్మణం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఎమ్మెల్యే కోళ్లకు ఘనస్వాగతం పలికారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారదిశగా పయనిద్దాం

## - జిల్లా ఎస్పీ జి. పాలరాజు



విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.పాలరాజు సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ వ్యధ విభాగానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 25 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశంలను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపారు. నెల్లిమర్ల మండలం వల్లూరుకు చెందిన అప్పారావు అనే వ్యక్తి ఫిర్యాదు చేస్తూ తన గ్రామానికి చెందిన పెద్దలు వారికి గత ఎన్నికలలో ఓటు వెయ్యని కారణంగా వేధింపులకు పాల్పడుతున్నట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ నెల్లిమర్ల ఎస్ఐను సదరు గ్రామం సందర్శించి, విచారణ చేపట్టి, పూర్తి వాస్తవాలు తెలుసుకొని తనకు నివేదించాల్సిందిగా ఆదేశించారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ విజయనగరం డిఎస్పీని ఇరు వర్గాలను పిలిపించి, కౌన్సిలింగు నిర్వహించాలని, వినని పక్షంలో కేసు నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇంజక్షన్ ఉత్తర్వులును పరిశీలించాలని, ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా బలిజిపేట ఎస్ఐను ఆదేశించారు. విజయనగరం పట్టణం పూల్‌బాగ్‌కు చెందిన త్రినాధ్ ఫిర్యాదు చేస్తూ తనపై ప్రత్యర్ధి వర్గం వారు అట్రాసిటీ కేసు నమోదు చేసారని, ఇప్పుడు తన ఇంటిపై వారు కొత్తగా ఇంటిని నిర్మిస్తున్నారని, వారిని ప్రశ్నిస్తే, తనని అసభ్యకరంగా తిడుతున్నారని, న్యాయం చేయాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరు వర్గాలను పిలిపించి, మాట్లాడాలని, డాక్యుమెంట్లును పరిశీలించాలని, వాస్తవాలను తనకు నివేదించాలని విజయనగరం 2వ పట్టణ సిఐను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ జి. రామకృష్ణ,పోలీసు పిఆర్వో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ నిరసన కార్యక్రమంపై జాయింట్ కటక్టర్ వెంకటరమణారెడ్డి స్పందిస్తూ ఈ నెల 25వ తేదీన గిరిజన ఐతులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఆ రోజు రైతుల సమస్యలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కంపెనీ యజమానులకు నోటీసులు జారీ చేస్తామన్నారు.

# ప్రత్యేక హోదా కోరుతూ ధర్నా

నర్సీపట్నం : ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ నిధులు కేటాయించాలన్నారు. గిరిజన సెంట్రల్, మైనింగ్ యూనివర్శిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖకు రైల్వేజోన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రుత్తల పెదబుజ్జి, సిపిఎం నాయకులు సత్తిబాబు, ఎ.రాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలకు దరఖాస్తు ఆహ్వానం

విజయనగరం: విద్యార్థులకు ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, ఐ.టి.ఐ, బి.ఎస్సీ, బి.కామ్, బిటెక్, మెడికల్ మెరిట్ కం మీన్స్‌కు ఉపకారవేతనాలు మంజూరు చేసేందుకు దరఖాస్తులను కోరుచున్నామని మైనార్టీ కార్పరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎం.డి.షంషుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2018-19 సంవత్సరానికి మైనారిటీ విద్యార్థుల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రెన్యువల్, ఫ్రెష్ లకు వార్షికాదాఆయం ప్రి మెట్రిక్‌కు లక్ష రూపాయలు, పోస్ మెట్రిక్ 2 లక్షల రూపాయలు, మెరిట్ కం మిన్సు స్కాలర్‌షిప్‌కు 2.50లక్షలు మించరాదని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ప్రింట్ తీసి సంబంధిత పాఠశాల, లేదా కళాశాలలో సమర్పించాలి. దరఖాస్తుతో సంబంధిత ధీవపత్రాలన్ని అప్‌లోడ్ మరియు స్కాన్ చేయాలి. మార్కులు 50 శాతం దాటి ఉండాలి. విద్యార్థి బ్యాంకు పాస్‌బుక్ జెరాక్సస, స్టడీ , ఆదాయ రెలిజియన్ పత్రాలు, సెల్ నెంబరు, ఫొటో, ఫీజురశీదు. నివాస దృవీకరణ ఉండాలి. పాస్‌వర్డ్ మైనార్టీ కార్యాలయం నుండి పొందాలి. మరిన్ని వివరాలకు 08922-230250, లేదా 9849901160, 97016 49419 నెంబర్లకు సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# శస్త్ర చికిత్సకు లక్ష రూ. విరాళం



విజయనగరం : రోటరీక్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో సభ్యులు సోమవారంన్యూరో ఎఎస్‌డివ్యాధి బారిన పడిన పెన్నం వైభవ శివ అనే బాలునికి శస్త్ర చికిత్స నిమిత్తం లక్ష రూపాయలు చెక్కును విరాళంగా ఆ బాబు తండ్రి పెన్నం వెంకటరావుకు క్లబ్ అధ్యక్షులు కిశోర్ జైన్ ద్వారా అందజేశారు. స్థానికి డా.పి.వి.జి.రాజు రోటరీ హెల్త్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అజయ్‌మురార్క మాట్లాడుతూ 2014 లోప్రజా సంక్షేమం, ఆరోగ్యం లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా అతితక్కువ రుజుముతో ప్రముఖ వైద్యులతో సమాయం అందిస్తున్నామని జనరిక్ మందులు వినియోగిస్తున్నామని తెలిపారు. పేదప్రజలు ఈ అవకాశం వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, డాక్టర్ కృష్ణ గోపాల్, అశోక్, కె.శ్రీనివాస్, జి.ఎస్.గుప్తా, డిఎస్పీ లింగం తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ బంద్‌ను విజయవంతం చేయాలి

యలమంచిలి రూరల్ : ప్రత్యేక హోదా సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి చేపట్టనున్న బంద్‌లో భాగంగా నియోజకవర్గంలో ప్రజలు సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని యలమంచిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కన్నబాబు కోరారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఏర్పాటు అనేది రాష్ట్రంలో గల ప్రజలందరికి ముఖ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదట ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకొని ఇప్పుడు మళ్లీ ప్రత్యేక హోదా కావాలని రాజకీయం చేస్తున్నారన్నారు. వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి మొదటి నుంచి ప్రత్యేక హోదా నినాదంతోనే అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా ఏర్పాటు ఒక్క జగన్మోహనరెడ్డి పోరాటం వల్లే సాధ్యం అవుతుందన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయండి

రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవటంలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తన స్వప్రయోజనాల కోసం చంద్రబాబు ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని బొత్స ఆరోపించారు. ప్రత్యేక హోదా అవసరం లేదని, ప్యాకేజీ అయినా ఫర్వాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారని స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీయే లోక్‌సభలో ప్రకటించారని, దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు రాష్ట్ర ప్రజల అభిమతాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. కళబొళి కబుర్లు చెబుతూ నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. ప్రత్యేక హోదాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ప్రత్యేక హోదా రాష్ట్రానికి సంజీవని వంటిదని గత నాలుగు సంవత్సరాుగా పోరాడుతున్నది ఒక్క జగనేనని బొత్స తెలిపారు. జగన్ పిలుపు మేరకు మంగళవారం తపెట్టనున్న రాష్ట్ర బంద్‌ను అందరూ విజయవంతం చేయాని ఆయన ఈ సందర్భంగా కోరారు. వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఐదు కోట్లమంది తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినందుకు నిరసనగా తమ పార్టీ అధినేత జగన్ పిపుమేరకు చేపట్టనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా విషయంలో గాని, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటులో, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయింపు విషయంలో గాని, దుగ్గరాజుపట్నంలో పోర్టు ఏర్పాటులో గాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా వైఖరికి నిరసనగా బంద్‌ను చేపట్టడం జరిగిందన్నారు. విభజన చట్టంలోని హామీలను నెరవేర్చకుండా గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు కోట్ల మంది తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసాయని ఆరోపించారు. దీనికి నిరసనగా తలపెట్టిన బంద్‌ను అందరూ కాలసి విజయవంతం చేయాలని మళ్ళ కోరారు. రాజకీయ పార్టిల నాయకులు, విద్యార్థి, కార్మిక సంఘాల, స్వచ్ఛంద సంస్థల, వాణిజ్య సంస్థల ప్రతినిధులు, బ్యాంకర్లు అంతా కలిసి ఈ బంద్‌లో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓ సందేశం పంపించేలా బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బంద్‌లో భాగంగా ఉదయం ఐదు గంటల నుంచే నగరంలోని బస్సు డిపోలు ఎదుట బైఠాయించి బస్సు లను బయటకు రాకుండా చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఉదయం 10 గంట నుంచి జగదాంబ కూడలి నుంచి ర్యాలీగా వచ్చి డాబాగార్డెన్స్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఆశీల్‌మెట్ట మీదుగా తిరిగి వాణిజ్య సంస్థ లను మూయించవేయనున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతు బొత్స సత్యనారాయణ, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొంటారని మళ్ల తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు తైనాల విజయ్‌కుమార్, సమన్వయకర్త ఎం.వి.వి,సత్యన్నారాయణ వివిధ నియోజకర్గాల సమన్వయకర్తలు కె.కె.రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, తిప్పల నాగిరెడ్డి, ఎ.విజయనిర్మల పార్టీ నాయకులు పక్కి దివాకర్, రవిరెడ్డి ఐ హెచ్ ఫారుకి బర్గత్ ఆలీ, బోను శివరామకృష్ణ, రామన్న పాత్రుడు, గరికిన గౌరి, కొండా రాజీవ్ గాంధీ, తదితరలు పాల్గొన్నారు.

## వెంకయ్య నాయుడు వారించినా ఆగని నిరసన

వెంకయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా వెంటనే టీవీ ప్రసారాలు నిలిపివేయాలని ఆయన ఆదేశించారు. చైర్మన్ ఆదేశాలతో రాజ్యసభ ప్రత్యక్ష ప్రసారాలు కొద్దిసేపు ఆపారు. మరోవైపు రాజ్యసభలో విభజన సమస్యలపై చర్చించేందుకు మంగళవారానికి వాయిదా పడింది. రాష్ట్ర విభజన సమస్యలపై స్వల్పకాలిక చర్చకు టీడీపీ, వైసీపీ ఎంపీలు రాజ్యసభలో నోటీసులు ఇచ్చారు. సభ మొదలవగానే టీడీపీ, వైసీపీ ఎంపీలు ఇచ్చిన నోటీసులు అందాయని, ఈ తీర్మానంపై రేపు చర్చ జరుపుతామని వెంకయ్య నాయుడు తెలిపారు.

## భూమినే జలాశయంగా మార్చుకోవాలి

ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలన్నారు. ఒకవైపు హక్కుల కోసం పోరాటం, మరోవైపు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. ఇప్పుడిప్పుడే కృష్ణానదిలోకి నీరు వస్తోందని, భూగర్భజలాలు పెంచుతున్నామన్నారు. అన్ని శాఖల కృషి ఫలిస్తోందని, సుస్థిర ఆర్థికాభివృద్ధే తమ లక్ష్యం కావాలని సూచించారు. నాలుగేళ్ల కాలంలో వ్యవస్థలను పటిష్టంగా నిర్మించామన్నారు. రాయలసీమలో వర్షాభావ పరిస్థితి ఉన్న కారణంగా లోటు వర్షపాతం గల ప్రాంతాల్లో రెయిన్ గన్స్ వాడాలని సీఎం అధికారులను ఆదేశించారు. సకాలంలో మార్కెట్ జోక్యానికి తోతా మామిడి మరో ఉదాహరణగా సీఎం అభివర్ణించారు. ఇప్పటివరకు లక్ష టన్నుల మామిడిని సేకరించామని, ప్రభుత్వ స్పందనపై రైతుల్లో పూర్తిస్థాయిలో సంతృప్తి వచ్చిందన్నారు.

## వైకాపా బంద్‌కు మద్దతివ్వడం లేదు

పదేపదే బంద్‌లు చేపట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడానికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా అంశంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన విధానంతో ఉందన్నారు. జరిగిన సీడబ్లూసీ సమావేశంలో హోదా అంశంపై చర్చించినట్లు రఘువీరా తెలిపారు.

# పేకాట శిబిరంపై టస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు ...

కంచరపాలెం : జీవీఎంసీ 39 వ వార్డు పరిది రాజీవ్ నగర్ వద్ద ఒక ఇంటిపై టస్క్ ఫోర్స్ పోలీసుదాడులు నిర్వహించారు . అక్కడ పేకాడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్న టస్క్ ఫోర్స్ పోలీసు లు 35 వేల నగదును స్వాదీనం చేసుకున్నారు . అయితే తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తులను ఎయిర్ పోర్ట్ పోలీసు లకు అప్పగించారు . కాగ పట్టుబడిన వ్యక్తుల్లో అందరు ప్రభుత్వ ఉద్యోగులు కావడం కొసమెరుపు ...

# ఎస్సీ, ఎస్టీ చట్టానికి రాజ్యాంగంలో రక్షణ కల్పించాలి

రావికమతం : ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం, విశాఖజిల్లా దళిత బహుజన సంక్షేమ సమాజం జిల్లా కన్వీనర్ మల్లేటి రాజు ఆధ్వర్యంలో సోమవారం కొత్తకోట అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా మల్లేటి రాజు మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టానికి రాజ్యాంగంలో రక్షణ కల్పించాలని, కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత దళిత, గిరిజన, బిసి, మైనార్టీ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. సామాజిక న్యాయాన్ని కాపాడాలన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.ప్రసాద్, ఎన్.ప్రసాద్, శ్రీనివాసరావు, గుడాల శాంతిమ్మ, పి.శివ, రమేష్, జి.పెంటయ్య, పి.అప్పారావు, కె.నాగు, వి.జగదీష్, డి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటి సీట్లు సాధించిన విద్యార్థినులకు ప్రోత్సాహకాలు

నర్సీపట్నం : వేములపూడి కస్తూర్బా పాఠశాలలో 10/10 సాధించి త్రిబుల్ ఐటి సీట్లు సాధించిన విద్యార్థినులకు ఎంపిపి సుకల రమణమ్మ తన సొంత నిధులతో ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున ప్రోత్సహ బహుమతులను అందజేశారు. అదే విధంగా 9/8 సాధించిన మరో నలుగురు విద్యార్థులకు రూ.1000 చొప్పున ఒక్కొక్కరికి పంపిణీ చేశారు. కె..అనూష, బి.రాజేశ్వరి, డికె.గంగాభవానీ, ఎస్.తేజశ్వని 10/10 సాధించి త్రిబుల్ ఐటికి సీటు సాధించారన్నారని కెజిబివి ఎస్ఒ కె.భవానీ తెలిపారు. ఎంఇఒ సాయిశైలజ, సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మిలు మాట్లాడారు. కేవలం సిబ్బంది కృషితోనే ఇంత మంది విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఎంపిపి తన సొంత నిధులతో కేజిబివిలో విద్యార్థినులకు ప్రోత్సహకాలు ఇవ్వడంవల్ల మరింత పట్టుదలతో చదివే అవకాశం ఉంటుందన్నారు.

# అవినీతి లేని సమాజం పవన్‌తోనే సాధ్యం

నాతవరం : అవినీతి రహిత సమాజం పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమని నర్సీపట్నం జనసేన నాయకులు మారిశెట్టి రాజా, శివ అన్నారు. నాతవరం మండలంలో గునుపూడి తదితర గ్రామాల్లో పర్యటించి జనసేన మెంబర్‌షిప్ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రతీ ఒక్కరితో మాట్లాడి జనసేన సిద్ధాంతాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాలను కలిపే ఆలోచన విధానం, మతాలు ప్రస్తావన లేని రాజకీయ జనసేనతో సాధ్యమన్నారు. భాషలను గౌరవించే సాంప్రదాయం, సంస్కృతులను కాపాడే సమాజం, ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం జనసేన నినాదమన్నారు. జనసేన మెంబర్‌షిప్ కొరకు 9394022222 నెంబరుకు మిస్డ్‌కాల్ ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బావిశెట్టి శివ, రాజేష్, ప్రభాకర్, అద్దేపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ బంద్‌ను జయప్రదం చేయండి



మద్దిలపాలెం: తెలుగుదేశం పార్టీ రాష్ట్రానికి చేసిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 24న మంగళవారం జరిగే ఏపీ బంద్‌ను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ వైకాపా రాష్ట్ర యువజన అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్ కోరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మోడీ, చంద్రబాబుల వలన ప్రత్యేక హెూదా రాకుండా పోయిందని, ప్రత్యేకహెూ ఆంధ్రుల హక్కు అని వైకాపా మొదటి నుండి పోరాడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బంద్‌ను విజయవంతంచేయాలని కోరుతూ పోస్టర్‌ని విడుదల చేశారు. మద్దిలపాలెం ఏయూ ఇంజనీరింగ్ గేటు వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రత్యేక హెూదా వస్తే పరిశ్రమలు వస్తాయని, పరిశ్రమలు వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని మాట్లాడుతూ దీనితో నిరుద్యోగ సమస్య చాలా వరకు తీర్చవచ్చునన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు వారి యువజన నాయకుడు సాయి కృష్ణ, వెంకటేష్, బాలకృష్ణ, సారధి, సందీప్, శ్రీనివాస్, వెంకట్, అశోక్, రాంబాబు ఉమా అధిక సంఖ్యలో ప్రజలు, వ్యాపారులు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఎస్డీఐ ద్వారా స్వచ్ఛతా పోటీలు



ఆరిలోవ: నైపుణ్య మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ వారు సోమవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కేంద్ర ఇంచార్జ్ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు ఉత్తేజపూర్వక ప్రసంగం చేశారు. విజేతలకు బహుమతులు, పిల్లలందరికి మిఠాయిలు పంచి, వాటిని శుభ్రంగా ఎలా చెత్త బుట్టలో వెయ్యాలో నేర్పారు. భోజన సమయంలో పరిశుభ్రత, గిన్నెలు కడిగే విధానాలను తెలియజేశారు. 100 మంది పాఠశాల విద్యార్థులు, 25 మంది సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులు
# పిన్‌పాయింట్ ప్రకారం విధులు నిర్వర్తించాలి

- 7 వ వార్డు కార్యాలయ సందర్శన
- వార్డుల వారీగా హాజరు అందజేయండి
- నగర పరిశుభ్రతకు దోహదపడేలా విధులు చేపట్టండి
- దోమలపై దండయాత్ర సాగించి అనారోగ్యం రాకుండా చూడండి
- పాడైన భవనాలను తొలగించి పరిశుభ్రతకు సహకరించండి
- వుడా విసి మరియు ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్



విశాఖపట్నం: పారిశుధ్య కార్మికులు పిన్‌పాయింట్ ప్రకారం నిర్దేశించిన విధులు నిర్వర్తించాలని వుడా విసి మరియు ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 7వ వార్డు కార్యాలయాన్ని సందర్శించి హాజరు పట్టీ పరిశీలించారు. అనంతరం సిబ్బంది ఎవరికి కేటాయించిన ప్రదేశంలో వారు విధులు నిర్వర్తిస్తున్నది లేనిది వ్యక్తుల వారీగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏప్రాన్ ధరించని కార్మికుని ఒకరోజు జీతం కట్‌చేయాలని ఆదేశించారు. జివియంసి అందజేసిన ఏప్రాన్, ఇతర పనిముట్లను సక్రమంగా వినియోగించాలని సూచించారు. వార్డుల వారీగా పారిశుధ్య కార్మికుల హాజరు ప్రతిరోజు ఉదయం అందజేయాలని పేర్కొన్నారు. అందరు అధికారులు, సిబ్బంది నగర పరిశుభ్రతకు దోహదపడేలా విధులు నిర్వర్తించాలని కోరారు.

డెంగూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇంట, బయట నీరు నిల్వ ఉంచకుండా చూడాలని పేర్కొన్నారు. దోమలపై దండయాత్ర సాగించి ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా చూడలలాని కోరారు. అనంతరం మూడవ జోన్ పాత పోస్టాపీసు వద్ద శిథిలమై చెత్తతో పేరుకుపోయిన జిల్లా అస్యూరెన్స్‌ల రిజిస్ట్రార్ కార్యాలయం సందర్శించి చెత్త వేయడం ద్వారా అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నట్లు అభిప్రాయపడ్డారు. తక్షణం నోటీసు జారీచేసి 48 గంటలలో చర్యలు తీసుకోవాలని సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్‌ను ఆదేశించారు.

భవనాన్ని తొలగించి నూతన భవనం లేదా పార్కుగా రూపొందించడానికి ప్రతిపాదించాలని జోనల్ కమిషనర్ చిట్టిబాబుకు సూచించారు.

పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏసిపి నాయుడు, ఏ.యం.ఓ.హెచ్. డా.లక్ష్మితులసి, మూడవ జోనల్ కమిషనర్ చిట్టి బాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్ ఇఇ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమస్యలను పరిష్కరించాలని వినతి




మధురవాడ: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో త్రాగునీరు, టీచర్లు కావాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నగర సహాయ కార్యదర్శి ఎన్ అజయ్ మాట్లాడుతూ పేరుకు కాలేజీ అన్న బోర్డు మాత్రం ఉంది, కనీస వసతులైన త్రాగునీరు, కరెంట్, కుర్చీలు, బెంచీలు.... ఏమి లేవని 200 మంది విద్యార్థులు ఉన్నా ప్రభుత్వం ఒక్క టీచరుని కూడా నియమించకపోవడం సిగ్గుచేటన్నారు...

కాలేజీ విద్యార్థి ఎస్ఎఫ్ఐ నగర కమీటీ సభ్యుడు రాకేష్ మాట్లాడుతూ తాగడానికి నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, బాత్రూమ్స్ మేమే కడుక్కుంటున్నామని.. రూమ్స్ మేమే తుడుచుకుంటున్నామని, కరెంట్ కూడా ఉండదు అని, అన్ని సబ్జెక్టులకు టీచర్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, చదవలేక ఇలా రోడ్డెక్కామని, ప్రిన్సిపాల్‌కు ఎన్ని సార్లు చెప్పినా నా చేతిలో లేదు నేనేమి చేయలేను అని అంటున్నారురన్నారు. కనీసం కలెక్టర్ అయినా మా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతున్నామన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు. నగర కార్యదర్శి వై.అప్పలరాజు మాట్లాడుతూ మధురవాడ జూనియర్ కాలేజీ సమస్యలు పరిష్కారం చేస్తానని ఇచ్చిన హామీ కలెక్టర్ వాటిని నిలబెట్టుకోవాలని లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని విద్యార్థులు హెచ్చరించారు.

# వసతి సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు వినతి



విశాఖపట్నం: దామోదర్ సంజీవయ్య లా కాలేజీలో గత నాలుగు రోజుల నుండి నిద్రహారాలు లేకుండా న్యాయశాస్త్ర విద్యార్థులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మద్ధతు తెలియజేస్తూ విద్యార్థులకు తక్షణమే వసతి సౌకర్యం కల్పించాలని, విద్యార్థులను యూనివర్సిటీలోకి అనుమతించాలని కోరుతూ సోమవారం విశాఖ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ లా యూనివర్సిటీ అత్యంత ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీ 2008లో ప్రారంభమైంది. దేశంలోనే 5వ స్థానంలో వున్న యూనివర్సిటీ నేడు అకడ్మిక్ అడ్మిన్‌స్ట్రేషన్ లోపం వల్ల 11వ స్థానానికి నెట్టబడింది. పూర్తిస్థాయిలో న్యాయ అధ్యాపకులు నేటికీ లేరు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులకు న్యాయ విద్యను తెలుగులో చెప్పడం వల్ల అర్థం చేసుకొని వ్రాయటంలో విఫలమౌతున్నారు. రిజిస్ట్రర్, వైస్‌చాన్సలర్ మధ్యన విబేధాలు కారణంగా విద్యార్థులను బలిపశువులను చేస్తున్నారు. నాలుగు రోజుల నుండి వర్షంలోను, ఎండలోను నిద్రహారాలు లేకుండా వున్నారు. విద్యార్థినులను కనీసం వాష్‌రూములకు కూడా వెళ్ళడానికి పర్మిషన్ ఇవ్వడంలేదు. ప్రధాని నరేంద్రమోడీ ఒక్క ప్రక్కన భేటి బచావో భేటి పడావో అని నినదిస్తుంటే సంజీవయ్య లా యూనివర్సిటీలో ఆ బేటీలకు కనీసమైన మర్యాద కూడా లేకుండా బయటకు నెట్టారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకమైన క్లాసులు నిర్వహించి వారిని ప్రోత్సహించాల్సిన యూనివర్సిటీ యాజమాన్యం దానికి భిన్నంగా వ్యవహరిస్తోంది. విద్యార్థులకు తగు న్యాయం చేయాలని, బయట ఆందోళన చేస్తున్న డిటైన్ అయిన 81 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాలని, యూనివర్సిటీలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, కె.వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు నేరాలకు పాల్పడిన నేరస్తుడిని అరెస్ట్ రిమాండ్ ..



కంచరపాలెం : పలు నేరాలకు పాల్పడిన నేరస్తుడిని కంచరపాలెం క్రైం విభాగం పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు .ఈ సందర్భముగా కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో కంచరపాలెం క్రైమ్ సి. ఐ ఎన్ సాయి ఆధ్వర్యంలో క్రైమ్ డీసీపీ దామోదర రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా అయన వివరాలు వెల్లడించారు .

ఈ మేరకు ఈస్ట్ గోదావరి కాకినాడ ప్రాంతాములో జగన్నాథపురం నివాసి పొన్నాడ రవికుమార్ (అలియాస్ వీరబాబు) విశాఖపట్నం లో పలు పోలీస్ స్టేషన్లలో పలు దొంగతనాల్లో 18 కేసులు నమోదు అయ్యాయి .విశాఖ నగరంలో కేసుల్లో ఎయిర్ పోర్ట్ ఆరిలోవ పద్మనాభం టూటౌన్ వనటౌన్ గోపాలపట్నం విజయనగరం అచ్చుతాపురము స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి .ముఖ్యంగా ఆయన ఇళ్ల తాళాలు పగలగొట్టి నగదు అపహరణ బంగారం దొంగతనము ద్విచక్రవాహనాలు ఎత్తుకెళ్ళడం లో సిద్ధహస్తుడు ,సెల్ ఫోన్ లు , ల్యాప్ టాప్ తదితర సామగ్రిని అయినా దొంగతనం చేసేవాడని అదేవిధంగా పలు కేసుల్లో ఇదివరకు జైలుకు వెళ్లాడని పేర్కొన్నారు .రవిశంకర్ వద్ద నుండి ఒక జత చెవి రింగులు ,గోల్డ్రింగ్ స్ ఉన్నాయి .బంగారం బ్యాంకు ఆధీనములో ఉందని పేర్కొన్నారు. 1 ల్యాప్ టాప్ తోపాటుగా , 4 ద్విచక్రవాహనాలు స్వాధీనం చెసుకున్నామన్నారు .ఈమేరకు ఆయనను అరెస్టు చేసి రిమాండు కు తరలించారు. ఈ సమా వేశంలో క్రైమ్ ఏసీపీ పాల్గుణరావురావు , ఏసీపీ లంక అర్జున్ ఎస్సైలు ఆర్ హెచ్ ఎన్ వి కుమార్ ,మన్మధరావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగ బాలల వెన్నంటి వుంటా

## చైల్డ్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీతారాం



విశాఖపట్నం: దివ్యాంగ బాలలకు ఎన్నడూ వెన్నంటి ఉంటానని, వారి హక్కులు, రక్షణకు తానెప్పుడు పాటుపడుతుంటానని చైల్డ్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం పేర్కొన్నారు.

సోమవారం పెదవాల్తేరులోని హిడెన్ స్పౌట్స్ మానసిక దివ్యాంగ పాఠశాల విద్యార్థుల ఆట పాటల మధ్య పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు, ఇస్రో మాజీ సైంటిస్ట్ పిఎస్ ప్రకాశరావు చైల్డ్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీతారాంను దుశ్శాలువ కప్పి సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ సీతారాం ఇటు జిల్లాలోని కాకుండా రాష్ట్రంలోని అందరు పిల్లలను ఆదుకుంటున్నారని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు చేసిన సేవలకు గుర్తుగా ఈ జ్ఞాపికను, పుష్పగుచ్ఛాన్ని విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ దివ్యాంగులకు తానెప్పుడు అండగా ఉంటానని హామీ ఇస్తూ తనకు ఇంతటి సత్కారాన్ని చేసిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్చార్థుల సత్కారం మరువలేనిదని ఇది ఎంతో హర్షణీయమని అన్నారు.

# హోదా కోసం బంద్‌కు సర్వత్రా మద్దతు

## 104 జంక్షన్ నుండి తాటిచెట్ల పాలెం వరకు బైక్ ర్యాలీ ..



కంచరపాలెం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోరుతూ, రాష్ట్ర ప్రజల అభీష్టాన్ని మరోసారి కేంద్రానికి గట్టిగా తెలియజేసేందుకు ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఈ నెల 24న ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపునకు వివిధ పార్టీలు, అన్ని వర్గాల మద్దతు లభిస్తోంది. ఇప్పటికే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం, ముస్లిం జన జాగృతి సమితి బంద్‌కు తమ మద్దతు ప్రకటించాయి. ప్రత్యేక హోదాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల సమావేశంలో రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

ఈ మేరకు స్థానిక జీవీఎంసీ 40,41 వార్డు పరిధి వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ బైక్ ర్యాలీ తాటిచెట్ల పాలెం వరకు కొనసాగింది .ముఖ్యంగా ఈ ర్యాలీ ఊర్వశి కూడలి కంచరపాలెం మీదుగా ఈ ర్యాలీ కొనసాగింది .అక్కడి నుండి విశాఖపట్నం కృష్ణా కాలేజీ మద్దిలపాలెం పార్టీ కార్యాలయ వరకు కొనసాగింది .ఈ కార్యక్రమానికి ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు హాజరయ్యే ఈ బైక్ ర్యాలీని ప్రారంభించారు .ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ .

**హోదాతోనే భవిత అంటున్న యువత**

ప్రత్యేక హోదాతోనే పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని, విభిన్న అవకాశాలతో తమ భవిష్యత్తు బాగుపడుతుందని యువత విశ్వసిస్తోంది. ప్రత్యేక హోదా కోసం నాలుగేళ్లుగా వైఎస్సార్‌సీపీ అలుపెరగని పోరాటం కొనసాగిస్తుండగా సీఎం చంద్రబాబు మాత్రం ప్రత్యేక హోదా ఏమైనా సంజీవనా అని, హోదా కలిగిన రాష్ట్రాలు ఏమైనా బాగుపడ్డాయా అని ఎద్దేవా చేశారు. హోదా తప్పనిసరని, దాన్ని సాధించుకోవడానికి అందరం కలిసి ప్రయత్నిద్దామని వైఎస్ జగన్ పదే పదే చెప్పినా చంద్రబాబు చెవికెక్కించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సమయంలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు ప్రత్యేక హోదా కోసం తీవ్రస్థాయిలో తమ వాణిని వినిపించి కేంద్రంపై 13 సార్లు అవిశ్వాస తీర్మాన నోటీసులు ఇచ్చారు. చివరకు ఏప్రిల్ 6న తమ పదవులకు రాజీనామా చేశారు. అదే రోజు ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్షను చేపట్టి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఎంత అవసరమో దేశానికి తెలియజెప్పారు. కాగా, ప్రత్యేక హోదాను కోరుతూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఆందోళన కార్యక్రమాలను చంద్రబాబు సర్కారు ఎక్కడికక్కడ అణచివేయడానికి ప్రయత్నించింది.అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గుజ్జ వెంకటరెడ్డి చల్లా ఈశ్వరరావు పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# వైభవంగా జగన్నాథస్వామి తిరుగు రథయాత్ర

## నూకాంబిక అమ్మవారి ఆలయం నుంచి పట్టువస్త్రాలు



అనకాపల్లి : పట్టణంలో ఇంద్రజ్యొమ్న హాలు వద్ద సుభద్ర, బలభద్ర శ్రీ జగన్నాథస్వామి తిరుగు రథయాత్రను ఎమ్మెల్యే పీలా తనయుడు బాలాజీ వైభవంగా ప్రారంభించారు. స్వామివారు భక్తులకు కల్కి అవతారంలో దర్శనమిచ్చారు. ఈసందర్భంగా భారీ అన్నసమారధన కార్యక్రమాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర ప్రారంభించారు. నూకాంబిక అమ్మవారి దేవస్థానం నుంచి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొణతాల వెంకట నూకరాజు, (గోపాల్) ధర్మకర్తలు బుద్ద ఈశ్వరరావు, పెంట కోట చంద్రరావు, విల్లూరి సత్యనారాయణ, ఎన్‌జివి ఆదినారాయణ (అచ్చియ్య) టిఎస్ఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.


# వాహన చోదకులకు ప్రత్యేక శిక్షణ తరగతులు

## - నేటి నుంచి వర్సిటీలో ప్రారంభం
## - వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

విశాఖపట్నం : జిల్లాలో టూరిస్ట్ వాహనాల చోదకులకు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం సాయంత్రం సెనేట్‌మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నగరానికి, రాష్ట్రానికి వచ్చే పర్యాటకులతో మెలగే విధానం, వాహనాన్ని నడిపే సమయంలో నియమావళి అనుసరించడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం వంటి అంశాలపై డ్రైవర్ల(ఛాఫర్స్)కు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మంగళవారం నుంచి ఏయూ డిసిఎంఎస్ విభాగంలో వీరికి శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. తొలి దశలో విశాఖజిల్లా నుంచి 600 మందికి శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.

ఏపిటూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఏడాది ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. శిక్షణకు హాజరయ్యే డ్రైవర్లకు రూ 500 ఉపకార వేతనం, భోజనం అందించడం జరుతుందన్నారు. విభిన్న రంగాలకు చెందిన నిపునులు డ్రైవర్ల వృత్తి మెళకువలు, వ్యక్తిత్వం మెరుగు పరచుకోవడం, పర్యాటకులతో వ్యవహరించే విధానాలను తెలియజేస్తామన్నారు.

ట్రాఫిక్ విభాగం ఏడిసిపి రమేష్ కుమార్ మాట్లాడుతూ



ట్రాఫిక్ నియమావళిని ఉల్లంఘించకుడా అవగాహ అందిస్తామన్నారు. అదే విధంగా సురక్షిత ప్రయాణం ప్రాధాన్యతను వారికి తెలియజేస్తామన్నారు. కెజిహెచ్ వైద్యులు డాక్టర్ రాజ్ కమల్ మాట్లాడుతూ పర్యాలకులు అత్యవసరంగా ఆరోగ్య సంబంధ సమస్యలు వచ్చిన సందర్భంలో స్పందించాల్సిన విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఎన్.సాంబశివ రావు మాట్లాడుతూ డ్రైవర్లు నగర విష్టతను పర్యాలకులకు తెలియజేసే వారధులుగా నిలుస్తారన్నారు. ట్రావల్ ఐక్యూ ఎండీ ఉషాప్రియ మాట్లాడుతూ విశాఖ జిల్లాకు సంబంధించిన చాఫర్స్ శిక్షణ కార్యక్రమాన్ని పర్యాటక శాఖ, ర్రాష్ట ప్రభుత్వం తమ సంస్థకు అప్పగించడం జరిగిందన్నారు

# విజయభాను

## సంపాదకీయం

## రగులుతున్న మతరాజ్యం

ఇజ్రాయెల్‌ను యూదు ప్రజల జాతి-రాజ్యంగా ప్రకటిస్తూ ఆ దేశ పార్లమెంట్ చట్టం చేయడం పశ్చిమాసియా సంక్షోభాన్ని మరింత సంక్లిష్టంగా మార్చే ప్రమాదం ఉన్నది. పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం హిబ్రూ మాత్రమే అధికార భాషగా గుర్తింపు పొందింది. అరబిక్ భాష అధికార హోదాను కోల్పోయింది. జెరూసలెం నగరంలో కొంత భాగం ఇజ్రాయెల్‌కు, మరికొంత భాగం పాలస్తీనాకు రాజధానిగా ఉండాలనే ప్రతిపాదన ఉన్నది. అయితే ఈ నగరం పూర్తిగా ఇజ్రాయెల్ రాజధానియని ఈ చట్టం స్పష్టంచేసింది. యూదుల నివాసాలను వృద్ధి చేయడం జాతీయ విలువగా ఈ కొత్త చట్టం పేర్కొంటున్నది. దీనివల్ల ఆక్రమిత ప్రాంతాలలో యూదులను తరలించి నివాసాలు ఏర్పాటు చేయడం సాగుతుంది. ఆక్రమిత ప్రాంతాలలోని అరబ్బులు హైకోర్టును ఆశ్రయించడానికి వీలు లేదు. తమపై దాడులు చేసినందుకు ఇజ్రాయెల్ దేశంపై, సైనికులపై కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉండదు. ఇప్పటికే విద్య, వైద్యం, నివాసాలు మొదలైన అన్ని రంగాల్లో అరబ్బుల పట్ల వివక్ష సాగుతున్నది. ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆక్రమిత ప్రాంతాలలోని పాలస్తీనా ప్రజలనే దారుణంగా అణిచివేస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూదులను తరలించి ఆక్రమిత ప్రాంతాల్లో వారికి నివాసాలను ఏర్పాటు చేస్తున్నది. అటువంటిది ఇజ్రాయెల్ దేశంలో వారి స్థితిగతులు ఎంత దారుణంగా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఇక ఇప్పుడు దేశాన్ని యూదు రాజ్యంగా ప్రకటించుకున్న తర్వాత అరబ్బులు చట్టబద్ధంగా రెండవ తరగతి పౌరులుగా మారిపోయారు. పాలస్తీనా సమస్య రగులుతున్నంత కాలం పశ్చిమాసియాలో శాంతి నెలకొనడం అసాధ్యం. అందువల్ల క్షేత్రస్థాయి పరిస్థితులను గుర్తించి, అన్ని వర్గాలకు సమంజసంగా ఉండే మౌలిక పరిష్కారం సాధించడం అవసరం. ఇజ్రాయెల్‌లో స్థిరపడిన యూదులను వెళ్ళగొట్టడం ఆచరణలో సాధ్యం కాదు. అట్లాగని పాలస్తీనా ప్రజలను వారి మాతృభూమిని వదులుకొమ్మని చెప్పడం భావ్యం కాదు. వారు అందుకు ఏ మాత్రం సమ్మతించరు. అందుకనే రెండు రాజ్యాల పరిష్కారం అనే ప్రతిపాదన ఇటీవలికాలంలో బలపడ్డది. ఇజ్రాయెల్ ఉనికిని పాలస్తీనా వారు ఆమోదించాలె. గజా, వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాలను కలుపుకొని పాలస్తీనా రాజ్యం ఏర్పాటుచేయాలె. రెండు రాజ్యాలు వైషమ్యాలు మరిచి శాంతియుత సహజీవనం చేయాలె. పరస్పరం సహకరించుకోవాలె. ఇది వాస్తవిక పరిస్థితులకు అనుగుణమైన ఆదర్శప్రాయమైన ప్రతిపాదన. తమ ఉనికిని అరబ్బులు ఆమోదించరనే భయాందోళనలు అతివాద యూదులకు ఉన్నాయి. తాము మాతృభూమిని కోల్పోవలసి వస్తున్నదనే చేదు వాస్తవాన్ని పాలస్తీనీయులు జీర్ణించుకోవడం కష్టం. అయినప్పటికీ శాంతిని కోరుకుంటున్న యూదులు, పాలస్తీనీయులు ఇదే ఉత్తమ పరిష్కారమని భావిస్తున్నట్టు అధ్యయనాలలో వెల్లడైంది. ఈ ప్రతిపాదనకు మద్దతు పెరుగుతున్న తరుణంలో ఇజ్రాయెల్ దుందుడుకుగా వ్యవహరిస్తున్నది. ఇప్పుడు వివాదాస్పదమైన జెరూసలెం అంతటినీ రాజధానిగా ప్రకటించుకోవడం, యూదు వలసలను విధానంగా ప్రకటించుకోవడం వల్ల రెండు రాజ్యాల పరిష్కారంపై చర్చలకు ఆస్కారం లేకుండాపోయింది. జాతి మతాలకు అతీతంగా పౌరులు అందరికి సమాన హక్కులు ఉండే ఆధునిక రాజ్యాలు అవతరించిన కాలమిది. ఇందుకు భిన్నంగా జాతి రాజ్యంగా ప్రకటించుకొని మైనార్టీలను రెండవ తరగతి పౌరులుగా చూడటం సమంజసం కాదు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో సాగిన మారణకాండ మూలంగా యూదులపై సానుభూతి ఏర్పడ్డది. అయితే దీనిని ఆసరాగా చేసుకొని పశ్చిమాసియా ప్రాంతంలో యూదు రాజ్యాన్ని సృష్టించి రావణకాష్టంగా మార్చాలనే కుట్రకు పునాది పడ్డది. పాలస్తీనాలోకి యూదులను పథకం ప్రకారం తరలించే కార్యక్రమాన్ని మొదట బ్రిటన్, ఆ తర్వాత అమెరికా ప్రోత్సహించిన తర్వాత అరబ్బుల జనాభా తగ్గిపోయింది. ప్రపంచ పటంలో పాలస్తీనా స్థానంలో ఇజ్రాయెల్ ఏర్పడ్డది. ఇక అప్పటినుంచి పాలస్తీనా కుంపటి రగులుతూనే ఉన్నది. సౌదీ అరేబియా మొదలుకొని పలు అరబ్బు దేశాలలో అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వాలే ఉన్నాయి. గజాలో కూడా పాలస్తీనా ఉద్యమకారులు మితవాదులే. వెస్ట్‌బ్యాంక్‌లోని ప్రజలను కూడా పరిష్కారం దిశగా ఒప్పించడం కష్టమేమీ కాదు. కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియా విధానం పాత సమస్యలను పరిష్కరించకపోగా కొత్త సంక్షోభాలను సృష్టించేదిగా ఉన్నది. సౌదీ అరేబియాలో రాజకీయ కల్లోలం చెలరేగుతున్నది. సౌదీ కూటమికి, ఖతర్‌కు మధ్య వైషమ్యాలు పెరిగిపోయాయి. లెబనాన్‌లో ఉద్రిక్తతలను అమెరికా ఎగదోస్తున్నది. యెమెన్‌లో ఘర్షణలు పెరిగిపోయాయి. ఆసియా- పసిఫిక్ ఒప్పందాన్ని, ప్యారిస్ ఒడంబడికను, నాటో కూటమిని, అంతర్జాతీయ న్యాయసూత్రాలను దేనినీ ట్రంప్ ఖాతరు చేయడం లేదు.

## జనసేన అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయి

### జనసేన నాయకులు సీతారాం



అనకాపల్లి : జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరు తాయని, ఆ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ నేత కొణతాల సీతారాం అన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా నియోజవర్గంలోని అనకాపల్లి మండల పాపయ్యసంతపాలెం కశింకోట మండలం విసన్నపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. విసన్నపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి వైద్య సహాయం అందిస్తామని బరోసా ఇచ్చారు. అలాగే త్రాగునీటి సమస్యతో సతమతమవుతున్న నాయుడు గారి పాకల వద్ద చేతి బోరు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పాపయ్య సంతపాలెంలో కూడా గొట్లవారి కల్లాల వద్ద స్థానికుల విజ్ఞప్తి మేరకు చేతిబోరు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో కిడ్నీ, కంటి సమస్యలతో బాదపడుతున్నవారికి మెరుగైన వైద్య పరిక్షలు చేయిస్తామని బరోసా ఇచ్చారు. గ్రామస్తులలో కళ్లలో ఆనందం నింపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజలు వివరించారు. పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. స్థానిక జనసేన నేతలు కార్యకర్తలతో కలిసి ఆత్మీయసమావేశం నిర్వహించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై పోరు బాట సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ఆయన చేస్తున్న పోరాటానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు , బర్నికాన రాము, అప్పికొండ గణేష్, వాకాడ మదన్, వాకడ సతీష్, సురభీ, హరీష్, వి. అప్పలనాయుడు ,విసన్నపేట శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### ఏపీకి ప్రత్యేకహోదా విభజన హామీల అమలులో

## కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం



గాజువాక: ఏపీకి ప్రత్యేక హోదా విభజన హామీల అమలను కేంధ్రంలోని భాజపా, రాష్ట్రంలోని తెదేపా ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని, ఏపీ ప్రజలను నమ్మించి మోసం చేసాయని గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి విమర్శించారు. సోమ వారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాజపా తెదేపాలు కుమ్మక్కై విభజన హామీలను పార్లమెంట్ సాక్షిగా తుంగలో తొక్కాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంనకు ప్రత్యేకహోదా, విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్, కడప ఉక్కుకర్మాగారం తక్షణమే ప్రకటించాలని కోరుతూ 24-7-2018 మంగళవారం వైకాపా రాష్ట్ర అధ్యక్షులు, ప్రతిపక్షనేత వైయస్‌జగన్ పిలుపుమేరకు రాష్ట్రబంద్ పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్‌లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ బంద్ ద్వారా కేంధ్రంలోని భాజపాకు, రాష్ట్రంలోని తెదేపాకు కళ్ళు తెరిపించాలని అన్నారు. స్వచ్ఛందంగా ప్రజలందరూ పాల్గొని బంద్ జయప్రదం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు మార్డపూడి పరదేశి, అండిబోయిన అప్పారావు, రాజానరామారావు, కటికల కల్పన, ధర్మాన శ్రీనివాసరెడ్డి, సంపంగి ఈశ్వరరావు, పిట్టా రెడ్డి, మొల్లిచిన్న, పరశురామ్, కటికలకల్పన, షౌకత్ అలీ, శిరీషా, కరణం వేణు, ఉరుకూటి చందు, మద్దాల అప్పారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్‌లో పూడిమడక యువతి, యువకులకు ఉద్యోగాలు

### బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి



అచ్యుతాపురం: బ్రాండిక్స్‌లో పూడిమడక యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి అన్నారు. సోమవారం బ్రాండిక్స్‌లో ఎంపికైన ఉద్యోగులు దొరస్వామితో తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర

భీమునిపట్నం : శ్రీ శ్రీ శ్రీ సుభద్ర జగన్నాథస్వామి రథయాత్ర సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ఇంద్రజమనం మందిరం నుండి ఆలయ ప్రధాన అర్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు, ఆద్వర్యంలో ఘణంగా ప్రారంభం మయినది స్వామి వారి రథం మెయిన్ రోడ్, గంటస్తంభం, పాత బస్సు స్టాండ్ మీదుగా చిన్నబజార్ వరకూ స్వామి రథాన్ని ఊరేగించారు. ఈ రథయాత్రకు భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కవి సమయం

## 'జీవన ప్రయాణం'

కలసి మెలసి మెలుగుదాం
చేయి చేయి కలుపుదాం
కలుపుగోరు జీవితాలు గడుపుదాం.
అన్ని వున్న భారతావనిలో...
పుణ్యమైన పుడమిన పుట్టినాం;
శ్రమ జీవన సాధనలో...
కలిమి గలిగి యెదుగుదాం.
కరువు పెరిగి బుఖ్ఖన
బరువు బుట్ట యెలాన?
ధరలు అదుపు చేయాలోయ్
పాలన అని పించాలోయ్
మాటలతో కోటలు కావు
గాంధీబాబు చెప్పిందినవోయ్;
పల్లె, పేట పాటులతో...
నిండివున్న నవ్వులతో...
నిక్కచ్చి స్వరాజ్య మోనోయ్

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ఠ ; తిథి : ద్వాదశి రా.7.11; జ్యేష్ఠ సా.5.13; రా.వ.1.55ల 3.40. | సోమవారం 23-07-2018

**మేషం** : కుటుంహంలో చికాకులు తొలగిపోయి మానసిక ప్రశాంతత నెలకొంటుంది. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. ప్రియ తములతో విరామ కాలక్షేపాలతో పాల్గొంటారు. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. ఇంటా బయటా సమస్యలు తలెత్తినా తెలివితో పరిష్కరిస్తారు. రవాణా వ్యవ హారాల్లో ఆచితూచి వ్యవహరించండి. **వృషభం** : విదేశీ యత్నాలలో కొన్ని అవాంతరాలు ఎదురైనా విజయం సాధిస్తారు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది. సోదరీ, సోదరులతో కలహాలు తలెత్తుతాయి. **మిథునం** :రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులను ఎదుర్కొంటారు. డాక్టర్లు అరుదైన శస్త్రచికిత్సలను సమర్థంగా పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. పెద్దల ఆరోగ్యములో మెళకువ అవసరం. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసు కుంటారు. **కర్కాటకం** : రాజకీయ నాయకులకు మంచి పేరు, ఖ్యాతి లభి స్తుంది. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. స్త్రీలకు తలపెట్టిన పనిలో ఆటంకాలను ఎదుర్కొంటారు. అనవసరపు సంభాషణ వల్ల సహోద్యోగులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రముఖుల కలయికతో పనులు పూర్తవుతాయి. **సింహం** : ఇతరులను ధనసహాయం అడగటానికి అభిజాత్యం అడ్డువస్తుంది. వృత్తుల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. షాపు గుమాస్తాలు, అకౌంట్లకు ఒత్తిడి, పనిభారం అధికం. **కన్య** : బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కుటుంబీకుల కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. పోస్టల్, టెలిగ్రాఫ్, కొరియల్ రంగాలవారికి శ్రమాధిక్యత. జూదాల్లో ధననష్టం, చికాకులు ఎదుర్కొంటారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం ఆలోచన విరమించుకోవడం మంచిది. **తుల** : చిన్ననాటి వ్యక్తుల కలయిక సంతోషం కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల పనివారికి ఒత్తిడి, చికాకులు వంటివి అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునః ప్రారంభించేందుకు చేయు యత్నాలు కలిసివస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** :ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి ఉంటుంది. రాజకీయ నాయకులకు ఊహించని మార్పులు చోటుచేసుకుంటాయి. **ధనుస్సు** : ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కివస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంటుంది. విద్యార్థులకు తోటివారి కారణంగా చికాకులు తప్పవు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పోటీతత్వము పెరుగుతుంది. **మకరం** : ఆదాయ వ్యయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. మీ మాటే నెగ్గాలనే పట్టుదల మంచిది కాదు. స్త్రీలకు ఆరోగ్యంలో చిన్న చిన్న చికాకులు తలతెత్తగలవు. జాగ్రత్తలు అవసరం. బ్యాంకు వ్యవహారాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ సంస్థల్లోని వారు తోటి వారితో స్నేహ భావంతో సంచరిస్తారు. **కుంభం** :మీ శ్రీమతి వైఖరిలో మార్పు సంతోషం కలిగిస్తుంది. ఆత్మీయుల రాకతో గృహం కళకళ లాడు తుంది. ప్రయాణాల్లో ఊహించని చికాకులను ఎదురవుతాయి. నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. కొబ్బరి పండ్ల పూల వ్యాపారులకు కలిసి రాగలదు. **మీనం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. రావలసినధనం అనుకోకుండా చేతి కందుతుంది. విద్యార్థులు అనవసర భయాందోళనలు విడనాడి శ్రమించినట్లైతే జయం పొందగలరు.

## పట్టణ గృహ ప్రాజెక్టులకు ల్యాండ్ పూలింగ్

### - పరవాడ, సబ్బవరం, గాజువాక ట్రై జంక్షన్‌లో, పరదేశీపాలెం, కొమ్మాదిలో భూముల అవసరం

### - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: పట్టణ గృహ ప్రాజెక్టులకు అవసరమైన ప్రభుత్వ భూములను సత్వరమే గుర్తించేందుకు సర్వే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ రెవెన్యూ, అటవీ, హార్టీకల్చర్ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్‌డిసిలు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్ధార్లతో పాటు అటవీ హార్టీకల్చర్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ గృహ ప్రాజెక్టులకు అవసరమైన భూములను ఏపీటీడ్కోకు కేటాయించాల్సి ఉందన్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా ఈ సర్వేను నిర్వహించి అవసరమైన భూములను గుర్తించి, వెంటనే ఏపిటిడ్కోకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, సత్తిబాబు, నెహ్రూ, తేజ్ భరత్, ఆయా మండల తహశీల్ధార్లు, అటవీ, ఉద్యానవన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 24న

## ఆదరణ పథకము ఇంటర్వ్యూలు

సబ్బవరం: వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ద్వారా ఆదరణ పథకం నందు సబ్సిడీ రుణములు 2018-19 సంవత్సరంనకు వెబ్‌సైట్ నందు దరఖాస్తులు నమోదు చేసుకున్న టైలరింరగ్ మరియు వీవింగ్ కొరకు దరఖాస్తులదారులకు మంగళవారం ఉదయం 10గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో విలేకర్లకు తెలిపారు. ఆన్‌లైన్ నందు నమోదు చేసుకున్న దరఖాస్తుదారుల, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం జెరాక్స్ కాపీ మరియు ఒరిజినల్ కాపీలతో దరఖాస్తుదారులు విధిగా హాజరుకావలసిందిగా కోరారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విభజన హామీలు అమలు చేయాలి

కొయ్యూరు : ప్రతేప్యక హోదా అమలు చేయాలని విశాఖ రైల్వేజోన్ ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై చిన్న చూపు చూస్తోందని గిరిజన యూనివర్శిటీని ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు ఎస్.సూరిబాబు, వై.అప్పల నాయుడు, బజ్జన్న, ఎస్.కుమార్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24 రాష్ట్ర బంద్‌కు ప్రజలంతా మద్దతు తెలపండి

### కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నం : ప్రత్యేక హోదా సాధనకై జగన్ మోహన్ రెడ్డి గారు ఈ నెల 24 వ తేదీన రాష్ట్ర బంద్ కి పిలుపునిచ్చిన సందర్భంగా బంద్ కు ప్రజలంతా సహకరించాలని కోరుతూ వైసీపీ నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మద్దిలపాలెం కృష్ణ కాలేజీ వైసీపీ పార్టీ ఆఫీస్ నుండి ఆశీలిమెట్ట జగదాంబ రెల్లి వీధి మీదుగా పాత పోస్ట్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని నినదించి ఆ నినాదానికి ఉద్యమ రూపం ఇచ్చిన ఉద్యమకారుడు జగన్ మోహన్ రెడ్డి గారేనని అయన 24 వ తేదీన ఇచ్చిన బంద్ విజయవంతమైతేనే ప్రజల అభీష్టం ఏంటో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుస్తుంది అని ఆ ఒత్తిడితో టీడీపీ ఎంపీలు రాజీనామాలు చేస్తేనే దేశం మొత్తం మన సమస్య చర్చనీయాంశం అవుతుందని కాబట్టే అందరు బంద్ ని విజయవంతం చేయాలనీ కొండా రాజీవ్ గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్సులు మాసిబొగ్గు రాజు కనకాల ఈశ్వర్ నల్లా రవి వార్డ్ నోళ్ళ చంటి సూర్యప్రసాద్ భాస్కరావు, వెంకటి చెట్టిబోయిన విజయ్ బాదంపూడి వాసు, శ్రీనురెడ్డి, సీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ జాతీయ అవార్డు వచ్చేలా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం: జిల్లాకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ జాతీయ అవార్డు వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 698జిల్లాలు ఈ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ జాతీయ అవార్డులను కైవసం చేసుకొనేందుకు పోటీపడుతున్నాయన్నారు. జిల్లా స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు మెరుగయ్యేలా జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన కోరారు. మూడు కేటగిరీల్లో నిర్ణీత అంశాల్లో ఆగస్టు 1 నుండి 30 వరకూ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా విద్య, స్త్రీ, శిశుసంక్షేమం, పంచాయితీరాజ్, జిల్లా పరిషత్ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ నిర్ణీత అంశాల్లో మంచి ర్యాంకులు సాధించేలా కృషి చేయాలని ఆయన కోరారు.

**8మంది బీసీ వసతి గృహ అధికారులకు నియామక పత్రాలు జారీ**

ఎపిపిఎస్‌సి ద్వారా ఎంపిక కాబడిన ఎనిమిదిమంది బీసీ వసతి గృహ నిర్వహణ అధికారులకు నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ జారీ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో వీరికి నియామక పత్రాలను కలెక్టర్ అందజేస్తూ అభినందనలు తెలిపారు.





**మీ కోసంలో 278 విజ్ఞాపనలు**

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. మీ కోసం కార్యక్రమానికి 278 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జెసి జి.సృజన, జెసి-2 ఎ.శిరి, జిల్లా రెవెన్యూ అధికారి సి.చంద్రశేఖర్‌రెడ్డి మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్‌కు 17 ఫోన్‌కాల్స్**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన 'డయల్ యువర్ కలెక్టర్'కు 17 ఫోన్ కాల్స్ వచ్చాయి. ఫిర్యాదుదారులు వివిధ అంశాలపై ఫోన్ చేసి తమ సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజనకు విన్నవించారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించి తగు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు.

## జోనల్‌స్థాయి గ్రంథాలయ సంస్థ పోటీలలో అచ్యుతాపురం విద్యార్థినీలు





అచ్యుతాపురం : అచ్యుతాపురం గ్రంథాలయశాఖలో శిక్షణ తీసుకున్న విద్యార్థినీలు జిల్లా స్థాయి గ్రంథాలయ సంస్థ పోటీలలో ప్రతిభ కనబరిచి జోనల్‌స్థాయికు ఎంపికైనట్లు స్థానిక గ్రంథాలయ శాఖాధికారి డి.కోటేశ్వరరావు తెలిపారు. జిల్లాస్థాయిలో స్థానిక సాయి శంకర్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని భార్గవి వ్యాసరచనలో ప్రథమ స్థానం, పల్లవి స్టోరీ రైటింగ్‌లో ప్రథమ స్థానం సాధించా రన్నారు. ఈ విద్యార్థినీలు నేడు విజయనగరం, గురుజాడ గ్రంథాలయంలో పోటీలలో పాల్గొంటారన్నారు.

## నేడు రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయండి

### వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు సిరపురపు పిలుపు

పరవాడ : రాష్ట్ర వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మంగళవారమురాష్టబంద్ నువిజయవంతం చేయాలనివైసిపిపరవాడమండలపార్టి అద్యక్షులు సిరపురపు అప్పలనాయుడు పిలుపు నిచ్చారు. ఆయన విలేకర్లు సమావేశంలో మాట్లడుతూ అంధ్రప్రదేశ్ కు ప్రత్యేకహోదా, విభజన హమీల్లో జరుగుతున్న మోసాలుకువ్యతిరేకంగాఈబంధ్ నిర్వహిస్తున్నామనిఅన్నారు. ఈబంద్‌లో విద్యా సంస్ధలు, ప్రభుత్వ కార్యలయాలు, వ్యాపార సంస్ధలు మరియు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## చంద్రన్న భీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం : భీమిలి జోన్ 27వ వార్డులో మృతి చెందిన బుద్దన అప్పడు భార్య బుద్దన లక్ష్మి కి చంద్రన్నభీమా తక్షణ సహాయం రూ. 5వేల రూపాయలు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా.నూకరాజు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్నభీమా వలన మృతి చెందిన కుటుంబానికి కొంత ఆసరా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చంద్రన్నభీమా కట్టాలని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు ఊళ్ళ దుర్గారావు, ఒమ్మి పైడిరాజు, సి.హెచ్. రామ్మూర్తిరాజు, పి.యోగి గిడుతూరి శ్రీనివాసరావు,సిద్దార్థ్ వర్మ, భీమా మిత్రా పోతిన వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయాలి



అచ్యుతాపురం: ప్రత్యేక హోదా సాధన కోసం, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తలపెట్టిన రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయాలని వైయస్ఆర్‌సీపీ జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము) పిలుపనిచ్చారు. ప్రత్యేక హోదా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకాలను ప్రజలకు తెలియ పర్చడానికి బంద్ చేపడుతున్నామన్నారు. వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలన్నారు.

## టిఎస్సార్ ఉచిత వైద్య శిబిరాలు

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సంచార వైద్యశాలల ద్వారా 300మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 42వవార్డు, మహరాణివీధి, మర్రిపాలెం, జగ్గరాజుపేట, కన్వీయర్‌బెల్టు, కోటవీధి తదితర ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.


## ఆర్‌ఎంపి వైద్యులకు అవగాహనా సదస్సు

భీమునిపట్నం : భీమిలి మండలం లోని రాజుల తాళ్ళవలసలో సామాజిక వైద్యుల సంఘం ఆధ్వర్యంలోఆర్ఎం పి వైద్యలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ వైద్యనిపుణులు ఎం.రఘుబాబు మాట్లాడుతూ ప్రమాదాల సమయంలో అత్యవసర చికిత్స ఏవిధంగా చేయాలనే విషయం పై,అదే విధంగా హైవేపై ప్రమాదాలపై తగుజాగ్రత్తలు గురించి ఆర్ఎంపిలకు అవగాహన కల్పించారు.ఇంక ఈ కార్యక్రమంలో జోనల్ ఆర్ఎంపి అధ్యక్షులు సంగం జోషి, గోపి, అప్పలకారు రెడ్డి, ప్రసాద్, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిలో డెంగ్యూ వ్యాధి లక్షణాల ఇద్దరికి

భీమునిపట్నం : భీమిలి జోన్ 21 వార్డ్ నూకాలమ్మ గుడి వీదికి చెందిన ఎల్ .సాన్విక కేంబ్రిడ్జ్ స్కూల్ లో ఒకటవ తరగతి చదువు చున్నా ది , అలాగే ఎగువపేట ద్రా క్షాయని కేథరిన్ స్కూల్ లో ఏడవతరగతి చదువు చున్నాది,వీరిద్దరి కి డెంగ్యూ వ్యాధి లక్షణాలు వున్నాయని వారి తల్లిదండ్రులు తెలిపారు.ఈ ఏరియాలో వర్షం పడితే వాటర్ నిల్వ వుండి పోవడం ,కాలువలు పరిశుభ్రం గా వుండక పోవడం వల్ల, వాటర్ నిల్వాలు వలన దోమలు అదికంగా వుంటున్నాయని వాటిని నివారణకు చర్యలు లేకపోవడం తో ఈ వ్యాధి ప్రభలుతున్నట్లు అక్కడ వున్న స్థానికులు చెప్పారు.

## ఫైర్ స్టేషన్‌కు మౌలిక సదుపాయాలు




భీమునిపట్నం : భీమిలి మండలం తాళ్ళవలస లో వున్న ఫైర్ స్టేషన్ కు దీవిస్ కంపినివారు సుమారు ఎనిమిది లక్షలతో మౌలిక సదుపాయాలు కలిప్పించడానికి ఈ రోజు జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.వి.ఎస్.రామ్.ప్రకాష్ శంకు స్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో చిట్టివలస ఫైర్ ఆఫీసర్ మదీన,దీవిస్ సిబ్బంది చంద్రశేఖర్, శేఖర్ బాబు, నాగరాజు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



విశాఖపట్నం : శ్రీ హరేరామ సంకీర్తనా భక్తబృందం వారి ఆధ్వర్యంలో శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దత్తత దేవా లయం అంబికాబాగ్ శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో వైభవంగా మంగళధ్వని, వేదమంత్ర పఠనముల మధ్య శ్రీరామచంద్రమూర్తి శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించి నాము. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యాచార్య స్వామి వారి బృందం ఆస్థాన వేద పండితులు వైకానస ఆగమ సాంప్రదాయంలో శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించినారు.ముందుగా విశ్వక్సేన ఆరాధన నిర్వహించి పుణ్యాహవచనం జరిపి తదుపరి శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి పంచామృతాభిషేకం వివిధ సుగంధ ద్రవ్యా లతో అభిషేకములు నిర్వహించి నూతన వస్త్ర పుష్పాలంకరణ చేసి అష్టోత్తరం చదివి నివేదన, నీరాజన, మంత్ర పుష్పములు సమర్పించారు.

పుష్పాల వెంకటేశ్వర ప్రసాదు సరోజినిదేవి దంప తులు శ్రీరామ పట్టాభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించి శ్రీ రామ చంద్రమూర్తికి నూతనంగా తయారు చేసిన వెండి కిరీటాన్ని సమర్పించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు మరియు అన్నప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ పట్టాభిషేకం నిర్వాహకులు పుష్పాల వెంకటేశ్వర ప్రసాదు సరోజినిదేవి దంపతులు, సంఘ సేవకురాలు వి.సుబ్బ లక్ష్మి, ఉపాధ్యక్షులు ఎం.వి.రాజశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 750 కేజీల గంజాయి పట్టివేత



పట్టుబడిన గంజాయి మూటలతో పోలీసులు

రావికమతం : ముందస్తు సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా 750 కేజీల గంజాయిని పట్టుకున్నామని రావికమతం ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు. వివరాల్లోకి వెళితే ముందుగా వచ్చిన సమాచారం మేరకు చినపాచిల జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండా కొట్నాపల్లి వైపు నుండి రావికమతం వైపు వస్తున్న ఏపి31టిసి 6574 నెంబరు గల టాటా గూడ్స్ వ్యాన్‌ను తనిఖీ చేయగా వ్యాన్ 750 కేజీల గంజాయి పట్టుబడిందన్నారు. వ్యాన్ ఉన్న రావికమతం మండలం మర్రివలస గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ(38)ను అదుపులో తీసుకొని అరెస్టు చేశామన్నారు. ఇతని వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడిలో రావికమతం పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నేడు రాష్ట్ర బందుకు సహకరించాలి

### వైసీపీ నగర ప్రచార కమిటీ అధ్యక్షుడు బర్కత్ అలీ




కంచరపాలెం : ప్రత్యేక హోదా సాధనకై వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న రాష్ట్ర బందుకు వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగులు సహకరించాలని కోరుతూ వైసీపీ నగర ప్రచార కమిటీ అద్యక్షుడు బర్కత్ అలీ జీవీఎంసీ 39, 40వ వార్డు పరిధి పలువురు ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగులను కలిసి బందుకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక హోదా పేరుతో ప్రజలకు మభ్య పెడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిరంజీవి, మల్లిక్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్ మరమ్మత్తుకు రూ.9లక్షలు మంజూరు

రోలుగుంట : రోలుగుంటలోని బిసి వసతి గృహం మరమ్మత్తులకు ప్రభుత్వం రూ.9లక్షలు మంజూరు చేసినట్లు వార్డెన్ కె.హరిగోపాల్ తెలిపారు.

సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వసతి గృంలో విద్యార్థులు ఉండే గదుల్లో ప్యానులు, ఇతర సామగ్రి పాడైందని చెప్పారు. అలాగే మరుగుదొడ్లు ఆధునీకరణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. వచ్చే నెలాఖరులోగా ఈ పనులు పూర్తి చేస్తామన్నారు.

## ఘనంగా అప్పలనాయుడు జన్మదిన వేడుకలు



పరవాడ: పెందుర్తి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త బండారుఅప్పలనాయుడు జన్మదిన వేడుకలు సోమవారము వెన్నెలపాలెంలోగల తన స్వగ్రహంలో అంగరంగ వైభవంగా జరిగింది. నాయకులు, అభిమానులు మధ్య అప్పలనాయుడు కేక్ కట్ చేశారు. అనంతరము పలువురు నాయకులు మాట్లడుతూ బండారు అప్పలనాయుడు నీతికి నిజాయితీకి మారుపేరు అని తన తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ, పెందుర్తి ఎంపిపిలు మాసవరపు అప్పలనాయుడు, రెడ్డివరలక్ష్మి, పరవాడ జడ్పిటీసి పైలజగన్నాదరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, రెడ్డిశ్రీనువాసు రావు, వియ్యపు చిన్నా మరియు నియోజకవర్గంలో గల నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష తులసి పూజ



భీమునిపట్నం : కృష్ణా కోలనిలో ఉన్న కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష తులసి పూజ కార్యక్రమం దేవాలయం గౌరవ అద్యక్షులు రేలంగి. వెంకట అప్పలనరసయ్య, అద్యక్షులు గాడు.అప్పలనాయుడు , ప్రధాన కార్యదర్శి గొరపల్లి.సన్యాసిరావు, కోశాదికారి. ఆదిమూలం.నాగరాజు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులకు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. వచ్చిన వారికి తీర్థ ప్రసాదాలు, పంపిణి చేశారు. అనంతరం అన్నసమారాదన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం లో కంటుబుక్త ముత్యాలరావు,కేబుల్ రామకృష్ణ చందు మొకర.శంకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక కిటిన్ పేట సమీపంలో వున్న ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లక్ష తులసి పూజ కార్యక్రమం ఆలయ సంక్షేమ సంఘం చైర్మన్ కె.ఎస్.ఎన్.బాబ్జి, ఆద్వర్యం లో ఘనం గా జరిగింది.భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. భక్తులకు అన్నసమారాదన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై పోటెత్తిన భక్త సంద్రము



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో తొలి(శయన) ఏకాదశి సందర్భంగా భక్తులతో కిక్కిరిసిన సత్యదేముని ఆలయం.తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు కుటుంబ సమేతముగా స్వామి వ్రతములు, స్వామివారి నిత్యా కళ్యాణము అధిక సంఖ్యలో చేయించుకున్నారు. అనంతరం స్వామి వారి దర్శనానికి వెళ్లి దర్శన భాగ్యం పొంది తీర్ధ ప్రసాదములు స్వీకరించారు. భక్తులకు ఎక్కడ కూడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎమ్.జితేంద్ర తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# రూ.14.84 కోట్లతో టాగూర్ కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణం

యానాం: గోపాల్ నగర్, గాంధీనగర్‌లో ఒక ఎకరం స్థలంలో 14.84 కోట్లతో టాగూర్ కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధుల విడుదలకోసం కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి మహేశ్‌శర్మను కలవనున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. ఎర్రాగార్డెన్స్‌లోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంగా ఉండటంకోసం యానాం ప్రత్యేకతను కాపాడే విషయంలో తన నిర్ణయం ఎప్పటికీ మారదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైననాటి నుండి రాష్ట్రప్రతిపత్తికి వ్యతిరేకమేనని అప్పట్లో ప్రభుత్వంతో పోటాపోటీగా వ్యవహరించానని ఇప్పుడునున్న పరిస్థితుల దృష్ట్యా వ్యూహత్మకంగా వ్యవహరిస్తున్నానన్నారు. పుదుచ్చేరికి రాష్ట్రప్రతిపత్తి ఇస్తే మూడు ప్రాంతాలతో పాటు పుదుచ్చేరిలోని కొన్ని నియోజకవర్గాలు ముప్పుకు ప్రమాదం వటిల్లే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నిపుణుల సలహా తీసుకుంటూన్నామన్నారు. యానాం ఉనికి కాపాడే విషయంలో ప్రజాశ్రేయస్సే తనకు ప్రధానమని పదవులు కాదన్నారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణ సామి నేతృత్వంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులు పుదుచ్చేరికీ రాష్ట్రప్రతిపత్తి హొదాకావాలని, లెఫ్టనెంట్ గవర్నర్ కిరణ్‌బేడిని తొలగించాలని పుదుచ్చేరికి ఇవ్వవలసిన నిధులు తక్షణం విడుదలచేయాలని పలు అంశాలను ప్రధాన మంత్రి పలువురు కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసేందుకు ఢిల్లీ వెళ్తున్నారన్నారు. తాను మాత్రం వివిధ అభివృద్ధి పథకాలు, ఆమోదం నిధులు కోసం ఢిల్లీ వెళ్తున్నానన్నారు. ఇంటింటికి వంటగ్యాస్ సరఫరా నిర్మాణ పనికి అనుమతి, డిఎస్‌పిసి పరిహారం, పారిశ్రామిక సామాజిక బాధ్యత నిధుల సాధన కోసం పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలుస్తానని కమ్యూనిటీ కళాశాల నిర్మాణం కోసం కేంద్ర మానవ వనురులశాఖ మంత్రి తదితర వాటిగూర్చి మంత్రులను కలవనున్నట్లు తెలిపారు. యానాంతో పాటు తూర్పుగోదావరి జిల్లాకుచెందిన మత్స్యకారులకు ఇవ్వవలసిన పరిహారం గూర్చి తేల్చాలని ఒఎన్‌జిసి జనరల్ మేనేజర్ ఎ. ఆర్ముగమ్ పుదుచేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి క్రిష్ణారావు కోరారు. ఆయన స్వగృహంలో మంత్రి మల్లాడిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవతో సత్కరించారు. ఈ సందర్భంగా ఒఎన్‌జిసికి సంబంధించిన నిధుల విడుదల అంశాలపై విపులంగా చర్చించారు.

## ది బిగ్ ఫైట్ గోడ పత్రికను విడుదల చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



అన్నవరం :తూ.గో.జిల్లా అన్నవరంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం ఈ నెల 25వ తేదీన విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన ది బిగ్ ఫైట్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కోటి మందితో జరిగే మనవహారాలను జయప్రదం చేయలన్ని కోరుతూ అన్నవరం సత్యదేవ్ జూనియర్ కళశాలలో ది బిగ్ ఫైట్ వాల్ పోస్టర్లను ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారము విడుదల చేసారు.

# కార్మికులు వృత్తి నైపుణ్య అభివృద్ధిని పెంచుకోవాలి : గల్లా



అమలాపురం : భవన నిర్మాణ రంగ కార్మికుల నైపుణ్య అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం న్యాక్ (నేషనల్ అకాడమి ఆఫ్ కనస్ట్రక్షన్) ద్వారా వేలాది మంది కార్మికులకు శిక్షణ ఇస్తూ ఉత్తీర్ణులైన వారికి నిర్మాణ రంగంలో ఉపాధి కల్పించి వారి జీవితాల్లో ఆర్థిక, వృత్తి పరంగా భరోసా కల్పిస్తోందని రాష్ట్ర భవన నిర్మాణ రంగ కార్మిక సంక్షేమ మండలి సభ్యుడు గల్లా రాము అన్నారు. స్థానిక ఈదరపల్లిలో గల న్యాక్ శిక్షణా సంస్థలో సోమవారం రాము సందర్శించి అక్కడ శిక్షణ పొందుతున్న కార్మికులతో రాము ప్రసంగించారు. న్యాక్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్మిక సంక్షేమానికి అంకితభావంతో కృషి చేస్తున్నారని రాము తెలిపారు. నిర్మాణ రంగ కార్మికులు మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యం పెంచుకోవటానికి ముందకు వచ్చి న్యాక్ సంస్థను ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో న్యాక్ సంస్థ ద్వారా 71,905 మంది శిక్షణ పొందారని, శిక్షణ కోసం 45 కోట్ల 57 లక్షల 36 వేల ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 6815 మందికి 2 కోట్ల 21 లక్షల 2 వేల 625 రూపాయిలు ఖర్చు చేయడం జరిగిందిదని రాము వెల్లడించారు. మొదటి బ్యాచ్ శిక్షణ జూన్ 6 నుండి 25వ తేదీ వరకు 11 జిల్లాల్లో 1770 మంది శిక్షణ పొందగా, రెండవ బ్యాచ్ జూలై 11 నుండి 28వ తేదీ వరకు 12 జిల్లాల్లో 1895 మంది శిక్షణ పొందుతున్నారని రాము వెల్లడించారు. అమలాపురం సహాయ కార్మిక శాఖాధికారిణి పరిధిలో గతంలో శిక్షణ పొంది తాపీ కార్మికులు 133 మందికి, ప్రైవేట్ ఎలక్ట్రకల్ కార్మికులు 319 మందికి స్థానిక సహాయ కార్మిక శాఖాధికారిణి బి.బాలత్రిపుర సుందరి కీట్లు పంపిణీ జరిగినట్లు చెప్పారు. న్యాక్ ఇన్‌ఛార్జ్ ఎన్.తాతారావు మాట్లాడుతూ న్యాక్ శిక్షణా సంస్థలో తాపీ 27 మంది ప్రైవేట్ ఎలక్ట్రికల్ 28 మంది శిక్షణ పొందుతున్నట్లు వెల్లడించారు. కార్మికులంతా శిక్షణను ఉపయో గించుకోవాలన్నారు. న్యాక్ ఉపాధ్యాయులు ఐ.ప్రసాదరెడ్డి, పివిడి.ప్రవీణ్, కెవి.కృష్ణయ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అధికారికి తీవ్రగాయాలు

తాళ్లరేవు: 216 జాతీయ రహదారి సీతారాం పురం వద్ద జరిగిన రొడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న యానాం ప్రజా పనుల శాఖ జె.ఇ. మేడిసెట్టి శ్రీనివాసరావుకు తీవ్రగాయాలు అయ్యాయి. ఆదివారం రాత్రి కాకినాడ మోటారు వాహనం వెళ్తుండగా రోడ్డుపై పందులు అడ్డురావడంతో అదుపుతప్పి కింద పడిపోయారు. తలకు బలమైన గాయం అవ్వడంతో స్పృహ కోల్పోయిన ఆయనను సీతారాంపురం యూత్ సభ్యులు ఆటోలో తాళ్లరేవు ఆసుపత్రికి తరలించారు. వైద్యల సలహామేరకు కాకినాడకు తరలించాలని సూచించారు. ఈ విషయం తెలుసుకున్న పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ఆసుపత్రి వద్దకుచేరుకొని కాకినాడ అపోలో ఆసుపత్రికి తరలించారు. ఆపోలా ఆసుపత్రిలో తలభాగంలో వైద్యులు ఆపరేషన్ నిర్వహించారు. 48 గంటల తరువాత ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వివిధ శాఖ అధికారులు అపోలా ఆసుపత్రికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆపోల వైద్యులతో మంత్రి మల్లాడి మాట్లాడారు.

## ఎపి బార్ కౌన్సిల్ సభ్యునిగా విశాఖన్యాయవాది బైపా అరుణ్‌కుమార్ ఘనవిజయం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా విశాఖపట్నానికి చెందిన సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ ఘన విజయం సాధించారు. ఈయనకు పూర్తిస్థాయి నిర్దేశిత ఓట్లు లభించడంతో 19వ స్థానంతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. విశాఖపట్నం నుంచి అత్యధికంగా నలుగురు అభ్యర్థులు గెలుపొందగా ఈయనకు మూడోస్థానం లభించడం విశేషం. అత్యంత ఉత్కంఠ భరితంగా కొనసాగిన ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఓట్లు వేసి గెలిపించిన రాష్ట్రంలోని న్యాయవాద సోదర, సోదరీమణులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్త న్యాయవాదుల సంక్షేమానికి వృతి భద్రతకు, న్యాయవాదుల వృత్తి ప్రమాణాల పెంపునకు కృషి చేస్తానన్నారు.


## పెద్దాపురంలో ప్రవేశించిన జగన్ పాదయాత్ర

పెద్దాపురం: వైఎస్‌ఆర్‌సిపి అధినేత, ప్రతిపక్ష నేత తలపెట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర సోమవారం పెద్దాపురం నియోజకవర్గంలోకి ప్రవేశించినది. అచ్చంపేటలో ప్రారంభమైన పాదయాత్ర సోమవారం సాయంత్రం సామర్లకోట చేరి రాత్రికి అక్కడ బసచేయగలరని చెపుతున్నారు. 24వ తేదీ, వైఎస్‌ఆర్ పిలుపు మేరకు తలపెట్టిన బంద్ కారణంగా 25వ తేదీన పాదయాత్ర పెద్దాపురం పట్టణంలోకి ప్రవేశించనున్నదా ఈ సందర్భంగా పాదయాత్ర ప్రాతం జగన్ ప్లెక్సీలతో నిండి అహ్వానం పలుకుతున్నారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరు అవుతున్నారు. పాదయాత్రలో ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తు పాదయాత్ర కొనసాగిస్తున్నారు.

## వైభవంగా తొలి ఏకాదశి మహొత్సవం

రావులపాలెం : కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి, షిర్డిసాయి బాబా వార్ల ఆలయంలో తొలి ఏకాదశి మహాపర్వదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 5 గంటలకు ప్రధాన అర్చకులు పి. జనార్ధన కేశవ మూర్తి, సుదర్శనం నరసింహాచార్యులుల బ్రహ్మత్వంలో సీతారామచంద్రస్వామి వార్ల ఉత్సవ మూర్తులకు భక్తుల గోత్రనామాలతో అభిషేకం, తులసీదళములతో సహస్రనామా చర్చన, స్వామి వారి అలంకరణ, దర్శనములు గావించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. షిర్డి సాయి బాబా ఆలయంలో ఉదయం 10 గటలకు భక్తులచే సామూహిక గంధ విభూది, పుషార్చన అనంతరం హారతి ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో బొమ్మూరు వాస్తవ్యులు పొక్కులూరి రామమూర్తి వారిచే దైనందిన జీవితము ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్న మానవునికి దైవ చింతన ద్వారా ఎంతో సంతోషాన్ని సంతృప్తిని పొందగలుగుతాడని, నేటి కలియుగంలో లోక కళ్యాణానికి కృషిచేసిన భగవంతుడు సాయి అని అన్నారు. నిత్య నామస్మరణతో మానవుని కష్టాలు బాధలు నివారించుకోవచ్చని కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, చిన్న కెవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సంస్థలచే ఉచిత వైద్య శిబిరం



రావులపాలెం : సామాజికసేవలో ఎప్పుడు ముందుండే ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తున్న రావులపాలెం సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులచే ఉచిత ఎము కలు, కీళ్ళపై వైద్య సేవా శిబిరం నిర్వహించారు. స్థానిక సత్యసాయి సేవా పుష్పం సేవా కేంద్రం నందు సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో రాజమండ్రి విశ్వనాధ ఆసుపత్రి వైద్యులు ఆర్ధోస్పెషలిస్ట్ సత్యవరపు రఘురామ్ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో 126 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు అందజేసారు. ఇద్దరిని రిఫరల్ కేసులుగా గుర్తిం చి వైద్యం నిమిత్తం రాజమండ్రి ఆసుపత్రికి సిఫారసు చేసారు. ఈ సేవా శిబిరంలో కొవ్వూరి వివే కానందరెడ్డి, సబ్బెళ్ళ సత్యనారాయణరెడ్డి, కొవ్వూ రి బ్రహ్మారెడ్డి, చిర్ల వెంకటరెడ్డి, చిన్నం తారక రామారెడ్డి, పెరవలి వెంకటేశ్వరరావు, కొవ్వూరి విజయేంద్రరెడ్డి, చెక్కా ప్రకాష్, నడింపల్లి రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలపై స్పందన

## సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ. లక్ష్మీనారాయణ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో విచ్చేసిన సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ.లక్ష్మీ నారాయణ బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరెళ్ళ.గణపతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆర్ఎమ్‌పి, పియమ్ పి గ్రామీణ వైద్యుల గుర్తింపుపై ప్రస్తుత టీపీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం-465 పై ఒత్తిడి తెచ్చి గ్రామీణ వైద్యులకు తగిన గుర్తింపు వచ్చేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావాలని మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి.లక్ష్మీ నారాయణకు వినతి పత్రము అందజేయగా దానికి వారు సానుకూలముగా స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడితీసుకొని వచ్చి తగిన న్యాయము చేస్తానని హమీ ఇచ్చారు.

అలాగే ఈ సందర్భంగా జేడీ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామీణ, పల్లె ప్రాంతాలలో గ్రామీణ వైద్యుల ఆవస్యకత ఎంతైనా ఉందని, పల్లెలకు వీరి సేవలు ఎంతో అవసరమని, పట్టాణాలకు వెళ్ళలేని నిరు పేదలకు వీరి యొక్క ప్రాధమిక వైద్యము చేస్తున్న వీరికి ప్రభుత్వం వెంటనే గుర్తింపు ఇచ్చి తగిన న్యాయము చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బి.హెచ్.ఎం.పిఏ జిల్లా అధ్యక్షుడు సత్తి.వీర్రాజు,కార్యదర్శి వజ్రపు.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వాహణ దళాల విరమణ

యానాం: ఐపోలవరం మండలం పసుపులంక పడవ ప్రమాదంలో ఈనెల 14న గల్లంతైనవారి జాడకోసం చేపట్టిన గాలింపుచర్యలు పాల్గొన్న బృందాలను ఉపసంహరిస్తున్నట్లు అమలాపురం ఆర్డీవో బి. వెంకటరమణ తెలిపారు. యానాం రాజీవ్ గాంధీ బీచ్‌వద్ద ఏర్పాటుచేసిన బేస్ క్యాంప్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత తొమ్మిది రోజులుగా విపత్తు నిర్వాహణ దళాలు ఎన్డీఆర్‌ఎఫ్. ఎపిసిఎస్‌సిఎఫ్, ఎస్‌డిఆర్ ఎఎఫ్. నేవీ, దళాలు అనేక విధాలుగా గాలింపు జరిపారన్నారు.

అన్ని దళాలతో గాలింపు చర్చలు చేపట్టినప్పటికీ గల్లంతైన వారిలో ముగ్గరి ఆచూకి లభించలేదన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో వివిధ శాఖలు సైతం పాలనాపరమైన విధులను పక్కనపెట్టి ఈ గాలింపులో పాల్గొన్నారన్నారు. గల్లంతైన వారి ఆచూకి దొరికేవరకు మిగిలిన సిబ్బందితో గాలింపు చర్యలు కొనసాగుతాయన్నారు. స్థానిక మత్స్యకారులకు గల్లంతైన వారి జాత తెలిస్తే తమకు తెలియజేయాలన్నారు. పసుపులంక రేవులో బోట్లును పెట్టామని ఆ రేవులో త్వరలో పంటును ఏర్పాటుచేయనున్నామన్నారు. లైఫ్‌జాకెట్లు ఏర్పాటుపై అందరికీ అవగాహన కల్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్‌ఎఫ్ డిప్యూటీ కమాండెట్ మధుసూధన రెడ్డి, సిఐ రమణారావు, ముమ్మడివరం, ఐ పోలవరం తాహశీల్దార్లు వీర్రాజు, విద్యాసాగర్, ఎస్‌ఐలు దుర్గా శేఖర్ రెడ్డి, క్రాంతికుమార్, వైద్యులు డయానా, ఇందరావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమానికి కట్టుబడిన ముఖ్యమంత్రి

## స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ 'స్వాతి' కృష్ణారెడ్డి




విశాఖపట్నం : ప్రజాసంక్షేమానికి కట్టుబడిన చంద్రబాబునాయుడుని మరొకసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ తెదేపా నాయకులు 'స్వాతి' కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఉత్తర నియోజకవర్గంలో 33వ వార్డు పరిధిలో సోమవారం ఆయన సౌజన్యంతో పేదలకు వస్త్ర పంపిణీ కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన గ్రామదర్శి కార్యక్రమం పిలుపులో భాగంగా స్వాతి కృష్ణారెడ్డి స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా ప్రయోజనాలకే పెద్దపీట వేసి లోటు బడ్జెట్‌లోను సంక్షేమ పథకాలకు ఆటంకం కలగకుండా నిర్వహించడం ఒక చంద్రబాబు నాయుడుకే చెల్లిందన్నారు. దేశం గర్వించదగ్గ ముఖ్యమంత్రులలో అగ్రస్థానంలో నిలిచిన చంద్రబాబు నాయుడుకే ప్రజలు పట్టం కడతారని ఆయన స్పష్ఠం చేశారు. విశాఖ సర్వోతోముఖాభివృద్ధికి అంకితమైన టిడిపి వైపే ప్రజలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఎస్ కిరణ్, 33వ వార్డు అధ్యక్షురాలు వి. రాఘవమ్మ, సెక్రటరీ కాళ రవికుమార్, మైనారిటీ సంఘం ప్రెసిడెంట్ ఎండి మజీజ్, అక్కిరెడ్డి జగదీష్ బూత్ కమిటీ సభ్యులు ఆదిలక్ష్మీ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# రవాణాశాఖలో ఆన్‌లైన్ సేవలు సి.ఎస్.సి. సెంటర్ల వద్ద చేసుకోవచ్చు

విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఈ -ప్రగతి కార్యక్రమంలో భాగంగా లైసెన్సులను సంబంధించిన అన్ని రకాల లావాదేవాలు మీ సేవా, ఈ సేవా మరియు సిఎస్‌సి (కామన్ సర్వీస్ సెంటర్లు) ద్వారా ప్రజలందరు చేసుకొనేదానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సిఎస్‌సి ప్రజల సౌలభ్యం కొరకు అనేక ప్రదేశాలలో ఉన్నాయి మీరు మా కార్యాలయానికి రాకుండానే మీ ఇంటికి దదగ్గరలో ఉన్న సిఎస్‌సి సెంటర్లలో మీరు పనులు చేసుకొనే వెసలుబాటు కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా లైసెన్సు స్లాటు బుక్‌చేసుకోవడానికి, ఎల్.ఎల్.ఆర్. స్లాటు బుక్ చేసుకోవడానికి, డ్రైవింగ్ లైసెన్సు స్లాటు బుక్ చేసుకోవడానికి, అడ్రసు మార్పు, క్లియరెన్స్ సర్టిఫికేట్ తీసుకోవడానికి అదనపు తరగతి చ చేర్పు మొదలగు అన్ని రకాల లైసెన్సు సర్వీసులు ఆన్‌లైనులో పొందడానికి వీలౌతుంది. డ్రైవింగ్ లైసెన్సు మరియు ఎల్ఎల్ఆర్ పరీక్షకు మా కార్యాలయానికి రావాల్సిఉంటుంది. ముఖ్యంగా రూరల్ ఏరియాలో ఉన్నవారు అనగా అనకాపల్లి, ట్రైబల్ ఏరియాలో ఉన్నవారు ఈ సర్వీసులో అప్లికేషన్ నింపి ఇచ్చిన వారి వివరాలు తెలిపిన మీ సేవలో ఆన్‌లైన్ ఫారంలు నింపి రవాణా శాఖ వెబ్ సైటులో వాళ్లు పంపిస్తారు. ఆ పేపర్లు తనిఖీచేసి రవాణా శాఖలో అప్రూవల్ అయిన తరువాత నేరుగా వారి ఇంటికి కార్డు పంపించబడుతుంది.

కాబట్టి ప్రజలందరు ఈ సేవా ద్వారా ఈ సర్వీసులు పొందగలరు. అలాగే ఎల్ఎల్ఆర్ స్లాటు బుక్ చేసుకున్నప్పుడు ఏ సమయానికి అయితే బుక్‌చేసుకున్నారో ఆ సమయానికి అర్థగంట ముందు వచ్చి మీకు కేటాయించిన సమయంలోనే ఎల్ఎల్ఆర్ పరీక్షకు హాజరు కావలెను సమయం దాటి వచ్చిన వారు మధ్యాహ్నం 2 గంటల వరకు వేచి ఉండవలసి ఉంటుంది. కావున ప్రజలు ఈ యొక్క సర్వీసులను వినియోగించుకో వలసిందిగా తెలియజేయడమైంది.

# పాలనాధికారుల శ్రద్ధతో పరిష్కారమవుతున్న ప్రజా వినతులు




విజయనగరం : జిల్లా ప్రథమ పౌరులు, జిల్లా ప్రజలకు దిశనిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్, సహచర కలెక్టర్లు తమ అర్జీలను వ్యక్తిగతంగా తనిఖీ చేస్తూ అధికారులకు తగు ఆదేశాలు ఇస్తుండడం వినతదారులకు ఎంతో ఆనందం కలుగుచేస్తుంది. సోమవారం నిర్వహించిన గ్రావెన్‌కు పలువురు తమ వినతులను సమర్పించారు. బొండపల్లి మండలం దేవుపల్లి మరకొండ పాలెం గ్రామనాఇకి చెందిన ముబ్బయి దొర, సన్యాశిరావు అనే గిరిజనులు వన్నివిస్తూ తమ గ్రామం మధ్యలో ఉన్న కరెంటు స్తంభం హుదూద్ తుఫాన్‌లో ఒరిగిపోయిందని దీనిపై పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా ఎటువంటి చర్యలు లేవని తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. మెంటాడ మండలం పోరాం గ్రామానికి చెందిన వెలగాడ పోలయ్య అనే దళితుడు విన్నవిస్తూ తాను మరుగుదొడ్డి నిర్మించుకొని సంవత్సర కాలమైనా ఇంతవరకు ప్రభుత్వం నుండి ఒక రూపాయి కూడా అందలేదని వెంటనే విషయమై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. విజయనగరం అన్నయ్యపేటకు చెందిన తాలాడ పాపన్న అనే దివ్యాంగుడు విన్నవిస్తూ తనకు చిన్న ఇల్లుగాని, పాకగాని లేని నిరుపేద దివ్యాంగుడనని తనకు వికలాంగ పించన్ మంజూరు చేయమని విన్నవించారు. కనకల శ్రీనివాసరావు అనే హుకూంపేట రామందిరం వీధికి చెందిన దివ్యాంగ వ్యక్తి విన్నవిస్తూ తనకు ఒక పాప ఉందని, భార్య గత సంవత్సరమే మరణించిందని రెండు సంవత్సరాలు వయస్సు ఉన్న ఈ పాపతో తనకు జీవనం కష్టమవుతుందని, తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం అందించాలని కోరారు. విజయనగరం జామియా మసీదుకు ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తూ 11మంది అధ్యక్షునితో సహాఎన్నిక ప్రక్రియ వక్ఫ్‌బోర్డు అధ్యక్షతన జరుపుకున్నామని, కాని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కమిటీకి రాష్ట్ర వక్ఫ్‌బోర్డువారు ఎటువంటి నియామక ఉత్తర్వులు ఇవ్వలేదు సరికదా 30 దినాల్లో దాటినా ఎటువంటి సమాచారం కూడా ఇవ్వడం లేదని, పాత కమిటీతోనే కొత్త పేనల్ పంపించే ప్రయత్నం చేస్తున్నారని కనుక ఎన్నికైన మా కమిటీకి నియామక ఉత్తర్వులు అందేలా చర్యలుతీసుకోవాలని కోరారు. ఈ ప్రజా వినతుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్, జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్-2 జె.సీరామారావు,డిఆర్ఓ వెంకటరావు, వినతుల పరిష్కారానికి వినతుదారులకు తగు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ వెంకటేశ్వరరావు, డిఇఓ నాగమణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్.ఇ రమణమూర్తి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్లు కట్టిస్తాం : వైఎస్ జగన్



సామర్లకోట/తూర్పుగోదావరి: జర్నలిస్టులకు వైఎస్సార్ సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హామీ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయనీ, కానీ వాటిలో ఇళ్ల నిర్మాణాలకు టీడీపీ ఎటువంటి ఆర్థిక సహాయం చేయడం లేదని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆరోపించింది. ఇప్పుడు కొత్తగా సొంత స్థలాలు ఉన్న జర్నలిస్టులకే ట్రిపుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని టీడీపీ ప్రభుత్వం జీవో ఇవ్వడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.

తమకు న్యాయం చేయాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు సోమవారం పాదయాత్రలో వైఎస్ జగన్‌ను కలిశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇళ్లు కట్టించి ఇస్తామని హామినిచ్చారు. దీనిపై హర్షం వ్యక్తం చేసిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా నేత స్వాతి ప్రసాద్ ప్రత్యేక హోదా సాధన కోసం రేపు (జూలై 24న) వైఎస్సార్ సీపీ చేపట్టనున్న రాష్ట్ర బంద్‌లో పాల్గొంటామని తెలిపారు.

# గంగవరం రోడ్డు విస్తరణను తక్షణమే చేపట్టాలి



గాజువాక: గంగవరం రోడ్డు విస్తరణ తక్షణమే చేపట్టాలని గాజువాక తెదేపా ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు స్థానికులు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పెదగంట్యాడ మండల పరిధిలో గాంధీ విగ్రహం జంక్షన్ నుంచి గంగవరంరోడ్డు ఈతపాలెం, వెంకన్నపాలెం, కొంగపాలెం వరకు అత్యంత రద్దీగ ఉంటుందని, నిత్యం రద్దీగ ఉండే ఈ ప్రాంతం తరచూ ప్రమాదాలు జరుగుతున్నరీత్యా విస్తరణ చేయాలని డిమాండ్ చేసారు. వేలసంఖ్యలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారని, అలాగే పాఠశాలలు ఉండడవలన చిన్న పిల్లలు ఆటోలో వెళ్ళేటప్పుడు ప్రమాదాలభారిన పడే అవకాశం ఉందని అన్నారు. అంతేకాకుండా భారీ వాహనాలు ఈ మార్గం ద్వారా వెళుతున్నాయని, రోడ్డు ఇరుకుగా వుండడంవలన ప్రమాదాలు జరుగుతన్నాయని, దీనివలన స్థానికులు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని ఆందోళనవ్యక్తం చేసారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం100అడుగుల విస్తరణ చేయవలసి ఉన్నప్పటికి, ఇంతవరకు రహదారిని అభివృద్ధి చేయలేదని, తక్షణమే రహదారిని అభివృద్ధి చేసి స్థానికులకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. వినతి పత్రం అందించినవారిలో దొడ్డిరమణ, గంటిపిల్లి అమ్మోరు, గరికినమసేన, కంబాల అమ్మోరు, వై.అప్పలరాజు, గండిపిల్లి అమ్మోరు, పిల్లలమోహన్, నూకరాజు, సంపంగి అప్పలనాయుడు, పితాని రాజేష్, టి.శంకరరావు, సీతారాం, చుకరావు గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు జాగ్రత్త చర్యలు

### జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్

విజయనగరం : వర్షాలు అధికంగా పడుతున్నందున మండలస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ మండలస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి మండలస్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ అధికంగా వర్షాలు పడుతున్నందున చెరువుల గట్లు, కాలువ గట్లుతెగిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. పశు వులకు, గొర్రెలకు వేయవలసిన వ్యాక్సీనేషన్, కృషి కళ్యాణ్ అభియాన్‌గ్రామాలలో చేపట్టవలసిన 10 కార్యక్రమాలను ఈనెలాఖరులో పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే కన్వర్జేన్సీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ సూచించారు.

ఉపాధి హామీ పథకం కన్వర్జేన్సీ పనులు చేపట్టే గ్రామ పంచాయతీభవనాలు, అంగన్వాడీభవనాలు, సిసి రోడ్లు, ఎన్‌టిఆర్ జలసిరి క్రిందబోరుబావులు, వ్యవసాయ అనుబంధ రంగాలకుసంబంధించిన ఫీడర్ ఛానల్స్,కాలువలు మరమ్మతులు, ట్యాంకులు, సామర్ధ్యం పెంపు తదితర పనులు డ్వామా, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి పనిచేయాలని తద్వారా జిల్లాలో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి ఉపయోగపడతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి వెంకటరమణారెడ్డి, జెసి-2 సీతారామారావు,డిఆర్‌ఓ జె.వెంకటరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమ్మెలో క్షేత్ర సహాకులు

### ఎంపిడిఓకు వినతిపత్రం

మెంటాడ : ఉపాధిహామీ పథకం క్షేత్రసహాయకులు సమ్మె సైరన్ మెగించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు విధులకు హాజరు కాబోమని తెగేసి చెప్పారు. సోమవారం ఎంపిడిఓ గంటా వెంకటరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ క్షేత్రసహాయకుల సంఘం మండల అధ్యక్షుడు చింత కన్నంనాయుడు మాట్లాడుతూ క్షేత్రసహాయకులను మిగిలిన సిబ్బంది వలే గుర్తించాలన్నారు. లక్ష్యాలతోసంబంధం లేకుండా గౌరవ ప్రదమైన కనీసవేతనం 18వేలుగా నిర్ణయించాలన్నారు. క్షేత్రసహాయకుల యొక్క నియామకాలను సర్వీసు నిబంధనలనుజిల్లా పరిధిలోకి తీసుకురావాలన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వ ఆదేశాలను అనుగుణంగా పనిచేసేఅవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల6నఅధికారులను ప్రభుత్వాన్నికోరడం జరిగిందన్నారు. ఈనెల20లోగా సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేపడతామని హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల సమ్మెసైరన్ మొగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్రసహాయకులు మండల సంఘ కార్యదర్శులు రొంగళి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు రంగారావు కమిటీ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

విజయనగరం : కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో గల కోనేరు రంగారావు కమిటీ కార్యాలయాన్ని సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఫిర్యాదుల అప్‌లోడింగ్ విధానాన్ని పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చినవి, ఎన్ని పరిష్కరించవలసినవి ఉన్నవి ఆన్‌లైన్‌లో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ గ్రౌండ్‌ఫ్లోర్‌లో వేస్తున్న టైల్స్ పనులను పరిశీలించారు.

## రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి



ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశైన ప్రత్యేక హోదా విషయంలో మోడీబాబు ఆడుతున్న దొంగ నాటకాలకు ప్రత్యేక హోదా ఆవశ్యకత ను దేశానికీ చాటి చెప్పడం కోసం రాష్ట్ర బంద్ పాటించాలని వైయస్ ఆర్ సీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ .వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పిలుపుమేరకు రేపు అనగా మంగళవారం నాడు చేపట్టనున్న బంద్ కు రాజంపేట నియోజకవర్గం లోనిఅన్ని వర్గాల ప్రజలు వ్యాపారస్తులు విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని అలాగే నాయకులు , కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మనవి .

## సంపతపురంలో వనం మనం కార్యక్రమం

అనకాపల్లి ... మండలంలో సంపతిపురం గ్రామంలో వనం మనం కార్యక్రమం సర్పంచ్ నంబారు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. మొక్కలు పెంపకం ద్వారా మాత్రమే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు.

## బంద్‌ను విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ

అనకాపల్లి .. అనకాపల్లిలో మంగళవారం జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅభిమానులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున సోమవారం పట్టణంలో బైక్ ర్యాలి నిర్వహించారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడివాడ అమర్‌నాథ్ ర్యాలీని ప్రారంభించారు. పూడిమడక రోడ్‌లోని వైఎస్ఆర్ విగ్రం వద్ద, ఈ ర్యాలీ ప్రారంభమైంది. పూడిమడక రోడ్ తో పాటు చోడవరం రోడ్, మెయిన్‌రోడ్‌లలో ఈ ర్యాలీ నిర్వహించారు. సుమారు 200 ద్విచక్ర వాహనాలతో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు, మామిడి నూకరాజు, మట్టా కుమార్, తో పాటు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదరణ 2 పథకం ఇంటర్వ్యూలు

భీమునిపట్నం : భీమిలి జోన్ యు.సి.డి. విభాగంలో ఆదరణ 2 పథకంక్రింద మంజూరు చేయు నిమిత్తం భీమిలి జోనల్ కమీషనర్ పి.దుర్గా ప్రసాద్ ఆద్వర్యం లో ఎంపిక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చేనేత మరియు టైలరింగ్ లబ్దిదారుల ఎంపిక నిమిత్తం ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఇందులో విశాఖపట్నం బి.సి.వేల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ వసంతకుమారి, స్థానిక టి.డి.పి.నాయుకులు గంటా.నూకరాజు ,వు.సి.బి. అధికారులు, టి.పి.ఆర్.ఓ.శ్రీనివాసరావు, తగరపువలస జోన్ టి. డి .పి. నాయుకులు రవ్వ.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ రంగంలో సవాళ్ళ నుంచి యువత అవకాశాలు

## గీతంలో ఇండియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ భట్టాచార్య




సాగర్‌నరగ్ : దేశ ఆర్ధిక వ్యవస్థలో బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యంగా దేశంలోని మారుమూల ప్రాంతాలకు సహితం బ్యాంకింగ్ సేవలను విస్తరించి ఇప్పటివరకూ బ్యాంకుల పరిధిలో లేని ప్రజలను సహితం చేరుకునే ప్రయత్నాలు ముమ్మురంగా జరుగుతున్నాయని ఇండియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఎమ్.కె.భట్టాచార్య పేర్కొన్నారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సోమవారం సందర్శించిన ఆయన మేనేజ్‌మెంట్ విద్యాకోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.దేశంలోని 56 శాతం మంది ప్రజలు ఇంకా బ్యాంకింగ్ రంగానికి దూరంగానే ఉన్నారని ఆయన పేర్కొన్నారు.బ్యాంకుల డిజిటలీకరణ అనేది అదనపు సౌకర్యంగానే భావించాలని కొత్త శాఖల ఏర్పాటు, ఎటిఎమ్‌ల విస్తరణ ఇక పై కూడా కొనసాగుతూనే ఉంటాయన్నారు.దేశ ఆర్ధిక రంగంలో 70 శాతం బ్యాంకింగ్ రంగంకు చెందినది కాగా మిగిలిన దానిలో 20 శాతం భీమా రంగానిది, 10 శాతం క్యాపిటల్ మార్కెట్ దేనన్నారు. బ్యాంకింగ్ రంగంలోకి ఎక్కువ మంది ప్రజలను చేర్చుకోవడం ఎప్పటికీ సురక్షితం అన్నారు.ఎదో కొద్ది మంది ప్రధాన ఖాతాదారులపైనే బ్యాంకులు ఆధారపడితే సంక్షోభం తప్పదనేది గతంలో ద్వారా నిరూపితం అయిందని ఆయన పేర్కొన్నారు.ఇటీవల కొందరు బ్యాంకులను మోసగించిన కేసులలో 'ఆపరేషనల్ రిస్క్' ప్రధాన అంశంగా ఉందన్నారు. ఆకర్షణీయ నగరాల అభివృద్ధిలో, రహదారులు, విద్యుత్తు ఉత్పాదన వంటి రంగాలో బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. బ్యాంకింగ్ రంగం ఫిన్‌టిక్, సైబర్ సెక్యూరిటీ అంశాలను అనుక్షణం పరిశీలిస్తోందని, ఇండియన్ బ్యాంక్ దాదాపు 10 కోట్ల రూపాయిల వరకు ఫిన్‌టెక్ పై వెచ్చిస్తోందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ బ్యాంకింగ్ రంగం, ఆర్ధిక సంస్థలు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్ళు భవిష్యత్తులో యువతకు ఉపాధి అవకాశాలుగా మారతాయని అభిప్రాయపడ్డారు.

గీతం అద్యక్షులు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి మాట్లాడుతూ భారత ఆర్ధిక వ్యవస్థ పటిష్టమైనదని పలు ప్రపంచ సంక్షోభాలకు సహితం తట్టుకుని నిలిచిందన్నారు.బ్యాంకింగ్ రంగం ద్వారా సమాజంలో అట్టడుగు వర్గాలకు కూడా చేరేవిధంగా సులభతర వాణిజ్య పద్ధతులు, సేవలు ఉండాలన్నారు.ఆధునీకీకరణ ద్వారా మొబైల్ బ్యాంకింగ్,స్మార్ట్ కార్డుల ద్వారా ఖాతాధారులకు సేవలు అందిస్తున్న బ్యాంకింగ్ రంగం భద్రతా చర్యలకు సమ ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.

కార్యక్రమానికి అద్యక్షత వహించిన గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పులకు స్పందిస్తూ దేశంలో తొలిసారిగా గీతంలో ఫిన్‌టెక్ అకాడమి, బ్లాక్ల చెయిన్ సెంటర్‌లను నెలకొల్పి ప్రత్యేక కోర్సులు ప్రారంభించామన్నారు.

ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డెరక్టర్ ఎమ్.కె.భట్టాచార్యను గీతం అద్యక్షులు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి సన్మానించి జ్ఞాపకను అందజేశారు.కార్యక్రమంలో గీతం ఉపాద్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధర రావు, ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, గీతం కార్యదర్శి బి.వి.మోహనరావు,గీతం కోశాధికారి బి.ఎస్,ఎస్.ఎన్.రాజు ఛీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ కె.వి.గుప్తా ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ కె.ఎస్.సుధాకర్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

### రొయ్యల చెరువులు తవ్వకం వలన

# తాగునీటి బోర్లలో ఉప్పునీరు

### - చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం



భీమునిపట్నం : మండలంలోని చిప్పాడ పంచాయితీ చిట్టినగర్ గ్రామంలో రోజురోజుకూ తాగునీటి బోర్లు ఉప్పునీరుగా మారుతున్నాయి. వీటికి కారణమేమంటే చిట్టినగర్ గ్రామం పక్కన ఉన్న గోస్తనీ నది పరివాహన ఖాళీ స్థలాలలో రొయ్యల పెంపకం కొరకు భారీగా చెరువులు తవ్వడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, వీటిని నివారించి రొయ్యల చెరువుల తవ్వకాలను అడ్డుకుని గ్రామస్తులకు తాగునీటి సమస్య లేకుండా చేయాలని భీమిలి నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకుడు వెంపాడ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో గ్రామ స్తులతో కలిసి వినతిప ్రత్రాన్ని సమర్పించారు. సమస్యను తెలుసుకున్న జిల్లా



కలెక్టర్ తాగునీటి సమస్యలకు ఇబ్బందులు కలిగించే విధంగా రొయ్యల చెరువులు నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీఇచ్చారని వెంపాడ శ్రీనివాస రెడ్డి తెలియజేశారు.

అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో తీర ప్రాంతంలో ఉన్న పలు ప్రాంతాలలో నిర్మించిన పలు కంపెనీల వల్ల నీటి కాలుష్యం, వాయు కాలుష్యం ఎక్కువగా ఉంటోందని వీటి ద్వారా ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురౌతున్నారని ఆయన తెలియజేశారు. పర్యాటక ప్రాంతాల పేరుతో ఏర్పాటు చేస్తున్న రిసార్టులు, హెటళ్ళు, మద్యపాన దుకాణాల వలన తీవ్రమైన వ్యర్థాలు తీర ప్రాంతంలో కలిపివేయడంతో మరింత కాలుష్యం పెరుగుతోందని ఆయన ఆరోపించారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి జల కాలుష్య నివారణను తగ్గించి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని శ్రీనివాసరెడ్డి అధికారులను కోరారు.

## చొక్కాకులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంవివి



ఇటీవల వైకాపాలో చేరిన వ్యాపారవేత్త, సంఘ సేవకుడు చొక్కాకుల వెంకటరావు రాకను మనస్పూర్తిగా ఆహ్వానిస్తూ మర్యాదపూర్వకంగా చొక్కాకుల నివాసానికి వెళ్లి అభినందనలు తెలియజేస్తున్న విశాఖపట్నం పార్లమెంటరీ నియోజవర్గ ఇన్‌ఛార్జి ఎంవివి సత్యనారాయణ. చిత్రంలో అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింద తదితరులున్నారు.

## నా మీద నమ్మకంతో ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు



తిరుపతి: గత ఎన్నికల్లో తన మీద నమ్మకంతో వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి టిక్కెట్ ఇచ్చారని నగరి వైకాపా ఎమ్మెల్యే ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. రోజా తన సొంత నిధులతో నగరిలో వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోజా మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నగరి ప్రజలు తనను గెలిపించారని తెలిపారు. నగరి ప్రజల రుణం జీవితంలో మర్చిపోలేనని చెప్పారు. గత ఎన్నికల్లో చంద్రబాబు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో ప్రతిపక్షం మీద కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ ఏపీ సీఎం కావడం ఖాయం అని జోస్యం చెప్పారు. అప్పుడు అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# నేటి సాంకేతికను సన్మార్గంలో వినియోగించండి

### కళా హాస్పిటల్ అధినేత డా. పి.వి. రమణమూర్తి



విశాఖ సిటీః నేటి యాంత్రిక యుగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక వినియోగం అన్ని రంగాల్లో ఎక్కువైంది. ముఖ్యంగా విద్యా రంగంలో సాంకేతికపరమైన మార్పులు చోటుచేసుకోవడంతో ప్రతీ విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్‌నెట్, సోషల్ మీడియాపై ఆధారపడుతున్నారు. వీటి వినియోగంతో ముఖ్యంగా యువత పెడదోవపట్టే అవకాశాలు ఉన్నందువలన సాంకేతికతను సన్మార్గంలో వినియోగించిన నాడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని కళా హాస్పటల్ అధినేత డా. పైడి వెంకట రమణమూర్తి విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక బి.వి.కె. కళాశాల సేవా కార్యక్రమాలలో భాగంగా పేద విద్యార్థినీ , విద్యార్థులకు ప్రతిభ మరియు ఆర్థిక పరిస్థితుల ఆధారంగా సుమారు 50 మంది విద్యార్థులకు అధ్యాపక మరియు అధ్యాపకేతర వారి ఆర్థిక సహాయంతో యూనిఫారమ్స్ మరియు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బివికె కళాశాల ప్రిన్సిపల్ ఎ.బి. నాగేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన కళా హాస్పిటల్ అధినేత డా. పి.వి. రమణమూర్తి మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దశే అతి కీలకమైనదని, ఈ దశలో తీసుకున్న నిర్ణయాలు వారి జీవన గమనానికి పునాదులౌతాయని అన్నారు. ముఖ్యంగా ఈ వయసులోనే యువత పెడదోవ పట్టకుండా విద్యతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఆయన కోరారు. విద్యార్థి దశలోనే జీవితాన్ని తీర్చిదిద్దే ఆశయం ఎంచుకోవాలన్నారు. ఉన్నత విద్యతో పాటు సంస్కారాన్ని కూడా పొందడమే విద్యార్థి లక్ష్యమని అన్నారు. కన్న తల్లిదండ్రులను, మాతృ దేశాన్ని ప్రేమించిన నాడే సమాజంలో ఉత్తములుగా ఎదగగలుగుతారని అన్నారు. రాబోయే రోజుల్లో కళాశాల అభివృద్ధి కొరకు, ఈ కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తమ సహాయ సహకారాలు అందజేయగలనని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులకు కావాల్సిన వైద్య సదుపాయాలు కూడా ఉచితంగా తమ ఆస్పత్రి ద్వారా అందించగలమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం జ్ఞానమే కాదు.. సర్వాంగేన వృద్ధికి విద్యా సంస్థలు పని చేయాలని అన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చి దిద్దండి అని విద్యా సంస్థలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పన్న గిరిప్రదక్షిణ ఏర్పాట్లు

### మంత్రి గంటా పరిశీలన.. అధికారులతో సమీక్ష



సింహాచలం : శ్రీ వరహ లక్ష్మీ నృసింహస్వామికి జరుగు ప్రధాన ఉత్సవాలలో వొకటైనా గిరిప్రదిక్షణ ఉత్సవం విశిష్టతగలది ప్రేతియేడూ ఆషాఢ పౌర్ణమినాడు జరుగు ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు విరివిగా పాల్గొని సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామి దర్శనం చేసుకుని పరవశించిపోతారు. ఈ గిరిప్రదిక్షణ ఉత్సవం ఈ నెల 26 జరగనున్న నేపథ్యంలో దేవస్ధానం భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివసరావు సోమవారం సింహాచలం తొలిపావంచా వద్ద భక్తుల కొరకు ఏర్పాటు చేసిన క్యూ లైన్లు మరియు ఇతం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సింహగిరిపైకి చేరుకుని కొండపై ఏర్పాట్లను పరిశీలించినారు. అనంతరం అప్పన్న దర్శనం చేసుకుని దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ మరియు ఇతర శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనల సలహాలు తెలియజేశారు. అనంతరం ఈ .ఓ కె .రామచంద్రమోహన్ దేవస్థానం మరియు ఇతర శాఖ అదికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ సంవత్సరం సుమారు 10 లక్షల మంది భక్తులు ప్రదిక్షణలో పాల్గొంటారని, అందుకు దేవస్థానం తగు ఏర్పాట్లు చేస్తోందని ప్రదక్షిణ చేసే భక్తులు కొండ చుట్టూ దేవస్థానం 25 చోట్ల విశ్రాంతి కేంద్రాలు ఏర్పటు చేస్తున్నామని, 10 లక్షల వాటర్ ప్యాకెట్లు సిద్ధం చేశామని అలాగె ఏ ఇబ్బంది తలెత్తినా మందులు డాక్టరు బృందాలను సిద్దంగా వుంచుతున్నామని, కొండ చుట్టు 200 మరుగుదొడ్లు సిద్ధం చేశామని, 10 చోట్ల వైద్య శిబిరాలు, 10 అంబులెన్సులు సిద్దం చేశామని నడక దారిలో మార్గంతెలిపే బోర్డులను దేవస్థానం సిద్ధం చేస్తోందని, అందరు రోడ్డుకి ఎడమవైపు నడవాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకరించాలని అలాగె విజయనగరం మరియు హనుమంతువాక నుంచి వచ్చేవాళ్ళు అడివివరం గాంధీనగర్ పుష్కరణి రోడ్ మీదుగా తొలిపావంచకు చేరుకోవాలని తెలిపారు. 27న గ్రహణం కారణంగా గుడి మధ్యాహ్నం 1 గంట తరువాత దర్శనం లభించదు కనుక 26 వ తారీకున ప్రదిక్షణకు ముందే స్వామి దర్శనం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆలయం చుట్టూ ప్రదిక్షణ చేసి భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు.

సుమారు 1 లక్ష లడ్డులను ప్రసాదానికి సిద్ధంచేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చూస్తున్నామని కనుక భక్తులు సహకరించి గిరిప్రదక్షిణ విజయవంతం చేయుటకు సహకరించాలని అధికారులు కోరారు.


వస్తు, సేవల పన్ను

1 NATION TAX MARKET GST

గమనిక : ఎగుమతిదార్లకు

ఐజిఎస్‌టి రిఫండ్ పక్షోత్సవాలు

16-07-2018 నుండి 30-07-2018

15.06.2018న లేదా ఆలోగా దాఖలు చేసిన రిఫండ్ క్లెయిమ్‌లు పరిష్కరించబడతాయి.

ఈ అవకాశం వదులుకోకండి.



ఐజిఎస్‌టి రిఫండ్స్‌లో 90% ఇప్పటికే మంజూరు చేయబడినవి.

మిగిలిన క్లెయిమ్‌లు త్వరితగతిన మంజూరు కోసం, ఎగుమతిదార్లు దిగువ చర్యలను తీసుకోవచ్చును.

- మీ షిప్పింగ్ బిల్ స్టేటస్ తెలుసుకోవడానికి https:/icegate.gov.in/icelogin/loginAction లాగాన్ అవ్వండి మరియు ఇంతకుముందు నమోదు కాకపోతే నమోదు చేయించుకోండి.
- మెస్సేజ్‌లో పొరపాటు ఏదైనా ఉంటే, మీ షిప్పింగ్ బిల్ యొక్క ఎర్రర్ కోడ్ చెక్ చేయండి.
- ఎఫ్ఐఇఓ కార్యాలయాల వద్ద (అహ్మదాబాద్, బెంగళూర్, చెన్నై, కొచ్చిన్, కోయంబత్తూర్, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కత్తా, లుథియానా, ముంబాయి వద్ద) మరియు ఎఇపిడి (తిరుపూర్ వద్ద) హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయబడినవి.

ఎస్‌బి 005 పొరపాటును తెలిపే షిప్పింగ్ బిల్స్ కోసం

కాన్‌కోర్డెన్స్ టేబుల్‌తో మీ ప్రదేశానికి దగ్గరగా ఉన్న మీ ఎక్స్‌పోర్ట్ పోర్ట్ / ఐసిడి లేదా హెల్ప్‌డెస్క్ వద్దకు వెళ్ళండి. టేబుల్ ఫార్మాట్ బోర్డ్ సర్క్యులర్ నం. 05/2018 - కస్టమ్స్ తేది. 23.02.2018లో ఏర్పాటు చేయబడింది. అది www.cbic.gov.in లో లభిస్తుంది.

ఎస్‌బి 006 పొరపాటును తెలిపే షిప్పింగ్ బిల్స్ కోసం

వెంటనే గేట్‌వే ఇజిఎం దాఖలు చేయడానికి మీ షిప్పింగ్ లైన్స్‌ను అడగండి
మరియు
దిగువ వివరాలతో మీ ప్రదేశం సమీపాన ఉన్న మీ పోర్ట్ ఎక్స్‌పోర్ట్/ఐసిడి లేదా హెల్ప్‌డెస్క్ వద్దకు వెళ్ళండి.

- షిప్పింగ్ బిల్ నంబరు మరియు తేదీ
- గేట్‌వే ఎక్స్‌పోర్ట్ పోర్ట్
- షిప్పింగ్‌లైన్ పేరు
- కంటైనర్ నంబరు మరియు ల్యాండింగ్ బిల్ కాపీ

davp 15502/13/0019/1819

జిఎస్‌టి - ఉత్తమమైన మరియు సరళమైన పన్ను

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్
www.cbec.gov.in, www.cbec-gst.gov.in

ఏదేని జిఎస్‌టి సంబంధిత విచారణ కోరకు @askGST_GoI మాకు ట్వీట్ చేయండి.






For a comfortable and affordable stay in the heart of the city

Facilities:
- 22 A.C. Rooms
- Mini A.C. Conference Hall
- Tv & Telephone available in all Rooms
- Standby Generator Power
- Laundry & Dry Cleaning
- 24hrs Hot & Cold Water
- Travel Assistance
- Lift Facility

| Tariff | Non A/c. | A/c. |
| --- | --- | --- |
| Single Occupancy | 600/- | 850/- |
| Double Occupancy | 800/- | 950/- |

HOTEL VIJAYABHANU

Opp : C.M.R. Shopping Mall, Near Jagadamba Centre, Visakhapatnam - 02. Ph : 2709799, 2709299, Ct : 98665 49555




Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com